RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 243 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: మంగళవారం 07-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసు.. నిందితుల కస్టడీపై తీర్పు వాయిదా



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసులో నిందితుల కస్టడీపై వాదనలు ముగిశాయి. ఈ కేసులో నిందితులుగా ఉన్న రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి, నమిత్‌శర్మను మరో 5 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. ఇప్పటికే 2 సార్లు కస్టడీకి తీసుకున్నారని, మరోసారి అవసరం లేదని నిందితుల తరఫు న్యాయవాది వాదించారు. ఆ ముగ్గురికీ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఉప్పరపల్లి కోర్టు తీర్పు మంగళవారానికి వాయిదా వేసింది.


## హామీలను అమలు చేసిన ఘనత మాది

పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం

మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు మిగతా 2లో..



# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

- తుమ్మిడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన మిగతా 2లో..

## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

ఇరాన్‌పై తీవ్రపదజాలంతో విమర్శలు... లేదంటే సర్వనాశనం చేస్తానని ట్రంప్ వార్నింగ్

లెక్కచేయకుండా ప్రతిదాడులకు దిగుతోన్న ఇరాన్



**వాషింగ్టన్, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై బూతులతో రెచ్చిపోయారు. తాను ఎంతగా హెచ్చరించినా హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవక పోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు. మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్‌లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హార్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హార్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని మిగతా 2లో..

## కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది

అస్సాంలో ఎలక్షన్ ర్యాలీలో మోదీ



**గువాహటి, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో సంబంధాలు నెరుపుతున్నట్టు దేశ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో జరిగిన ఎలక్షన్ ర్యాలీలో పాల్గొన్న మోదీ దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తోన్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. "సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్ పాటే పాడింది. ఈ సంబంధం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో సాగుతోంది. ఇది జాతీయ భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది" అని మోదీ పేర్కొన్నారు. "నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ దిల్లీలో, గువాహటిలో రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. అయితే ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాక్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు గుర్తించాం. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో మిగతా 2లో..

## ఫుడ్‌సేఫ్టీపై వాకథాన్.. ప్రారంభించిన మంత్రి రాజనరసింహ




**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉండగలమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుంచి ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు పీవీ మార్గ్ జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు ఏర్పాటు మిగతా 2లో..

## కాల్పుల విరమణ దిశగా ఇరాన్, అమెరికా..

ముసాయిదా ప్లాన్‌ను రెండు దేశాలకు అందించినట్లు సంబంధిత అధికారులు వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించడం కోసం అమెరికా, ఇరాన్ మధ్య చర్చలకు పాకిస్థాన్, తుర్కియే, ఈజిప్టు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఒక ముసాయిదా ప్లాన్‌ను రెండు దేశాలకు అందించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఆ ప్లాన్‌లో 45 రోజుల కాల్పుల విరమణ, హర్మ్యాజ్‌ను తెరవడం వంటి అంశాలను ప్రతిపాదించారు. 45 రోజుల సమయంలో శాశ్వత కాల్పుల విరమణ దిశగా విస్తృత చర్చలు జరిపేందుకు అవకాశం లభిస్తుందని భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ముసాయిదాను అమెరికా, ఇరాన్ పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, మిగతా 2లో..

## లియాండర్ పేస్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. త్వరలో ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. బెంగాల్‌లో ఎన్నికలకు ముందు ఇటీవల ఆయన భాజపాలో చేరిన విషయం తెలిసిందే. బెంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ ఆయన భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇందులోభాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించనున్నట్లు తెలుస్తోంది. భాజపాలో చేరిన వారం రోజుల్లోనే కేంద్రం ఆయనకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించడం గమనార్హం. కోల్‌కతాలో పుట్టిన లియాండర్ పేస్.. దిగ్గజ టెన్నిస్ క్రీడాకారుడిగా గుర్తింపు సంపాదించారు. తన కెరీర్‌లో ఏకంగా 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచారు. అందులో 10 మిక్స్‌డ్ డబుల్స్‌లో, 8 పురుషుల డబుల్స్‌లో నెగ్గారు. 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పుడు ఆ పార్టీ తరఫున ప్రచారం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికలకు ముందు ఇటీవల భాజపాలో చేరారు. బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం.. ఆధునీకరణ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన

ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ.... మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సిఎం



**నిర్మల్, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక మిగతా 2లో..

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు

కేరళ సిఎంతో చర్చకు సిద్ధమని రేవంత్ సవాల్



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేరళ సిఎం సపినరయ్ విజయన్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వంపై కేరళం సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ అభివృద్ధిపై మీతో చర్చకు తాను సిద్ధమని కేరళం సీఎం పినరయి విజయన్‌కి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు సిద్ధమని పినరయి విజయన్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. తెలంగాణలోని పాత డేటాతో సీఎం విజయన్ విమర్శలు చేశారని మిగతా 2లో..

### మొదటి పేజీ తరువాయిలు

## హామీలను అమలు చేసిన ఘనత మాది

ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

## కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది

ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెబుతూ ముగించారు. నిన్న జరిగిన కాన్ఫరెన్స్‌లో పాక్ జోక్యం స్పష్టంగా వెల్లడైంది" అని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. "సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారు. దానికి శిక్ష అనుభవించక తప్పదు. నిన్న నా భార్య తనపై వచ్చిన ఆరోపణలపై కేసు పెట్టింది. పోలీసులు చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటారనే భావిస్తున్నాను. అస్సాం పోలీసులు ఇంతకుముందే పాస్‌పోర్ట్‌ల విషయంలో దర్యాప్తు చేశారు. దుబాయి పాస్‌పోర్టు ఫేక్ అని తేలినట్టు దుబాయి అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. మిగతా దేశాల రిపోర్టులు మరో రెండ్రోజుల్లో రావొచ్చు" అని హిమంత బిశ్వ శర్మ వివరించారు.

## ఫుడ్‌సేఫ్టీపై వాకథాన్.. ప్రారంభించిన మంత్రి రాజనరసింహ

చేసిన వాకథాన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. వాకథాన్‌లో పాల్గొన్న వారితో కలిసి మంత్రి జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు నడిచారు. కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ వారం రోజుల పాటు ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ



ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్ఎ÷-లాన్‌లో భాగంగా చేపట్ట నున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

(మొదటి పేజీ తరువాయి)



వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ-130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు. బుషెహర్ స్థావరంపై జరుగుతున్న దాడులను సహించలేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రేడియో ధార్మిక పదార్థాలు కలుషితమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. బుషెహర్ ఎ÷-లాంటుపై నాలుగుసార్లు దాడి జరిగిందని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ ద్వారా ఆయన తెలియజేశారు. రేడియో ధార్మిక పదార్థాలు విడుదలైన పక్షంలో టెహ్రాన్ కంటే గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాలకే ముప్పు ఎక్కువ అని చెప్పారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలతో లాభాలు దండుకుంటున్న ఇంధన కంపెనీలపై పన్నులు విధించాలని ఐదు యూరోపియన్ దేశాల ఆర్థిక మంత్రులు సూచించారు. ఈ మేరకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆస్ట్రియా దేశాల ఆర్థిక మంత్రులు ఈయూ కమిషన్‌కు ఓ లేఖ రాశారు. 'మనమంతా సంఘటితంగానే ఉన్నామని, చర్య తీసుకునేందుకు సిద్ధమేనని సంకేతం పంపడానికి ఇలాంటివి అవసరం' అని వారు అభిప్రాయపడ్డారు.

చమురు కంపెనీలపై భారీగా పన్నులు విధించడం ద్వారా సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని వారు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక కేంద్ర కార్యాలయానికి చెందిన 17 నిఘా కెమేరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది. కోస్తా ప్రాంతంలోని నఖురా పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ కెమేరాలను ఇజ్రాయిల్ దళాలు ధ్వంసం చేశాయని లెబనాన్‌లో ఐరాస తాత్కాలిక దళాల (యునిఫిల్) ప్రతినిధి కండిస్ అర్డియల్ తెలిపారు. పట్టణంలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ సేనలు అక్కడి భవనాలను పెద్ద సంఖ్యలో నేలమట్టం చేశారని ఆమె అన్నారు.

## ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు

### ఈ యేడాది ఆకుపచ్చ రంగులో సారె... పిప్పి సభలో సిఎం రేవంత్ ప్రకటన

**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గత ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన చీరల రంగులు, నాణ్యతపై ప్రజల్లో భిన్నభిప్రాయాలు ఉండేవని గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం మహిళల మనసు గెలుచుకునేలా కొత్త నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో జరిగిన భారీ బహిరంగ సభలో మహిళా లోకానికి బతుకమ్మ శుభవార్త చెప్పారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం ఇచ్చే చీరలు కేవలం వస్త్రాలు మాత్రమే కాదని.. అవి పుట్టింటి వారు ప్రేమతో పెట్టే 'సారె' అంత పవిత్రమైనవని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గతంలో పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అంతకంటే ఆకర్షణీయమైన, మహిళలకు ఎంతో ఇష్టమైన 'చిలుక పచ్చ' రంగు చీరలను అందించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేకమైన చిలుక పచ్చ రంగు చీరలను వచ్చే డిసెంబర్ నెలలో పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పండగలు, శుభకార్యాల సమయంలో ఆడబిడ్డలు గర్వంగా ధరించేలా నాణ్యమైన చీరలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళల గౌరవాన్ని పెంచేలా, వారి ముఖాల్లో చిరునవ్వులు చూసేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. ఆదాయం పెంచి పేదలకు పంచడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని.. ఇప్పుడు నాణ్యమైన చీరల పంపిణీ ద్వారా ఆడబిడ్డల పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంటున్నామని చెప్పారు. మహిళా శక్తిని గౌరవించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

### భారత ప్రభుత్వం కీలక నిర్ణయం... థార్ ఎడారిలో ముడిచమురు ఉత్పత్తి పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ఆర్ఎన్ఎ):** అమెరికా-ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార్' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెల్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి రిఫైనరీకి రవాణా చేస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్-నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

### అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం: పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(ఆర్ఎన్ఎ):** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

## కాల్పుల విరమణ దిశగా ఇరాన్, అమెరికా..

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ అధికారి ఒకరు అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. తన దేశ వైఖరిని వెల్లడించారు. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కోసం తమ దేశం హర్మూజ్ జలసంధిని తెరవబోదని స్పష్టం చేశారు. ఈ పరిణామాలపై భారత్‌లో ఇరాన్ అంబాసిడర్ డాక్టర్ మహమ్మద్ ఫతాలీ స్పందించారు. శాశ్వత శాంతికి హామీలేని ఇలాంటి ప్రయత్నాల పట్ల తాము జాగ్రత్తగా వ్యవహరిస్తామని చెప్పారు. ఇలా ఘర్షణలు, కాల్పులు విరమణ వంటి విషయాల్లో తమకు మంచి అనుభవాలేం లేవన్నారు. అయితే రెండు దేశాల నుంచి ఈ ప్లాన్‌పై అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఇదిలాఉంటే.. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో తమ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్‌కు చెందిన ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మాజిద్ ఖాదేమీ చనిపోయారని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజామున అతడు మృతి చెందాడని చెప్పింది.

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత డేటా శకం ముగిసిందన్నారు. తెలంగాణ వృద్ధి రేటు టాప్‌లో ఉందని వివరించారు. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ 10.1 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పారు. అలాగే 25.36 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చామని తెలంగాణ సీఎం సోదాహరణగా వివరించారు. గడచిన 28 నెలల్లో 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని గణాంకాలతో సహా వివరించారు. కేరళంలో బ్రెయిన్ డ్రైన్ పెరిగిపోయిందంటూ సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆ రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధి సైతం కుంటుపడిందని తెలిపారు. ప్రముఖ నటుడు మోహన్ లాల్ ఫేమస్ డైలాగ్ 'నీ పో, మోనే విజయన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేరళం అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కేరళంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళంలోని పినరయి విజయన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దాంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కేరళ సీఎం సంధించారు. దీంతో కేరళ సీఎం వ్యాఖ్యలకు కౌంటర్‌గా సీఎం రేవంత్ స్పందించారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల పక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటినీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టు ఆన్‌లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రిడేషన్ జారీ పక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్‌లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## చిన్నారిపై అత్యాచార యత్నం

### ఆటోడ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
### సకాలంలో అడ్డుకున్న వ్యక్తికి సన్మానం

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకూ కామాంధులు ఎవ్వరినీ వదిలిపెట్టడం లేదు. ప్రాణాలు తీసైనా సరే అత్యాచారాలకు తెగిస్తున్నారు. ఈ క్రమంలో చిన్నారులపైనా అఘాయిత్యాలు ఆగడం లేదు. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్ మహానగరంలో చోటు చేసుకుంది. చిన్నారిని కిడ్నాప్ చేసి అత్యాచారయత్నం చేశాడు ఓ కామాంధుడు. గోల్కొండ ప్రాంతంలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేందుకు విద్యార్థిని(8) ఆటో ఎక్కింది. ఆమెకు మాయమాటలు చెప్పిన ఆటో డ్రైవర్.. గోల్కొండలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. చిన్నారి ఏడుపు గమనించిన యువకుడు మహ్మద్ ఫిరోజ్ అప్రమత్తమై ఆటో వద్దకు వెళ్లారు. కామాంధుడి నుంచి బాలికను కాపాడారు. దీంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. స్కూల్ ఐడీ కార్డు ద్వారా విద్యార్థిని తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం అందించారు ఫిరోజ్. అక్కడికి చేరుకున్న పోలీసులు బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని సలీంగా గుర్తించి అరెస్ట్ చేశారు. ఆటోను సీజ్ చేశారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ ధైర్యసాహసాలు ప్రదర్శించి చిన్నారిని కాపాడిన ఫిరోజ్‌ను సన్మానించారు. వేగంగా స్పందించిన కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్‌ను అభినందించారు.

## అధికారుల విధులకు ఆటంకం

### ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ గౌస్ కుమారుడి అరెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పాతబస్తీలో చార్మినార్ సమీపంలో ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ గౌస్ కుమారుడు మహమ్మద్ సాహిల్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పోలీసుల బందోబస్తుతో అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో అధికారుల పనిని అడ్డుకున్న సాహిల్, వారితో తీవ్ర వాగ్వాదానికి దిగారు. అక్కడితో ఆగకుండా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను , జీహెచ్ఎంసీ సిబ్బందిని తోసేస్తూ అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన చోట, ఒక ప్రజాప్రతినిధి కుమారుడై ఉండి అధికారులపైనే సాహిల్ చేయి చేసుకోవడంపై పోలీసులు సీరియస్ అయ్యారు. అధికారుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, పోలీసులను తోసేస్తూ అసభ్యంగా ప్రవర్తించడంతో అక్కడి వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారుల పట్ల సాహిల్ ప్రవర్తించిన తీరుపై పోలీసులు తక్షణమే స్పందించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం , అధికారులపై దాడికి ప్రయత్నించినందుకు గాను సాహిల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే!

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదిరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300-350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

## ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత

### ఎయిర్ ఇండియా వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్6(ఆర్‌ఎన్‌ఎ):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది.

# చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్

### భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం... మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు... మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య

**భద్రాచలం,ఏప్రిల్6(ఆర్‌ఎన్‌ఎ):** భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో



ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.

# విశాఖ స్టీల్‌ను వదిలించుకునే కుట్రలు

### నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్ ప్రారంభించడంపై అనుమానాలు.. సొంత గనులు కేటాయిస్తేనే విశాఖ స్టీల్‌కు మనుగడ
### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు

**విశాఖపట్టణ,ఏప్రిల్6(ఆర్‌ఎన్‌ఎ):** నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్ ప్రారంభించి 20 వేల ఎకరాల భూమి ఉన్న విశాఖ స్టీల్‌ను కబ్జా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిట్టల్‌తో కుట్ర చేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు ఆరోపించారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ని సిక్ ప్లాంట్‌గా మారుస్తున్నాయని అన్నారు. అనకాపల్లి నక్కపల్లి దగ్గర 'ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ ఇండియా' కంపెనీ శంకుస్థాపన గత నెలలో ఆర్భాటంగా జరిగింది. 2029 నాటికి 8.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని స్టీల్‌ఎ÷-లాంట్ ప్రారంభిస్తుందని ప్రకటించారు. రూ.1.5 లక్షల కోట్లతో లక్ష మందికి ఉపాధి కల్పిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. మిట్టల్ యాజమాన్యంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముచ్చట్లు అందరూ వీడియోలో చూశాం. నక్కపల్లి దగ్గర స్వాధీనం చేసుకున్న రెండు వేల ఎకరాల్లో 24 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేయడం ప్రపంచ వింత అవుతుందన్నారు. పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా ప్రభుత్వ విధానాలే మూలం. ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాన్ని మోడీ, చంద్రబాబు జోడీ అమలు చేస్తున్నదని,అందులో భాగంగా ఆర్సెలార్ మిట్టల్, జపాన్ నిప్పన్ ద్వయానికి సుమారు రూ.25 వేల కోట్ల రాష్ట్ర సంపదను హారతి పళ్ళెంలో పెట్టి సమర్పించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ద్రోహం చేయడమేనని అన్నారు. భూములను చౌకగా ఇవ్వడం, ఎన్.ఎం.డి.సి నుంచి గనులు ఇప్పించడం, నక్కపల్లి పోర్టును మిట్టల్‌కు కట్టబెట్టడం, విశాఖ స్టీల్‌కు విశాఖ ప్రజలకు నీరందించే 'ఏలేరు కాలువ' నుంచి 30 యం.జి.డి ల నీటిని మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మళ్లించడం, 30 సంవత్సరాలు జీఎస్టీని రద్దు చేయడం, అన్నిటి కంటే ముఖ్యంగా యూనిట్ విద్యుత్తుకు ఒక్క రూపాయి వసూలు చేయడం ఏ విధంగా సబబు అవుతుందో పాలకులు చెప్పాలన్నారు.

మరోవైపున 35 సంవత్సరాల నుంచి సమర్థవంతంగా నడుస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించకపోవడం ఘోరం అన్నారు.. విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఉంటే దేశంలోనే నెంబర్ వన్ స్టీల్ అవుతుంది. విశాఖ స్టీల్ నాణ్యత వల్ల విశాఖ స్టీల్ ఒక్కటే వరుసగా నాలుగు సంవత్సరాలు విదేశీ ఎగుమతులు చేసి లాభాలు ఆర్జించింది. కానీ 2021లో విశాఖ స్టీల్‌ను నూరు శాతం ప్రైవేట్‌కు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి ఎగుమతులు ఆగిపోయాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేక ఇనుప ఖనిజాన్ని మార్కెట్లో అత్యధిక ధరలకు కొనడంతో ముడి ఖనిజం కొనుగోలు వ్యయం 74 శాతానికి పెరిగింది. సెయిల్‌లో ముడి ఖనిజం కొనుగోలు వ్యయం 48 శాతంగా వుంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ అప్పులపై వడ్డీ రేటు 10 శాతం చెల్లిస్తోంది. సెయిల్‌కు 3.4 శాతం వడ్డీ రేటుగా ఉంది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం కావాలని విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌పై వేసిన భారాలు. 2025-26న కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ సుమారు రూ.1,800 కోట్లు నష్టాలు భరించింది.

కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం ద్వారా ప్యాకేజి ఇప్పించి లాభాల్లోకి తెప్పించామని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ కార్మికవర్గంపై తీవ్రంగా దాడి కొనసాగుతోంది. పనిచేస్తున్న వారిని పూర్తిగా నిరుత్సాహపర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. పర్మినెంట్ కార్మికుల నియామకాలు గత ఆరేళ్ల నుంచి లేవు. సుమారు 50 శాతం మందిని ఉద్యోగాల నుంచి రిటైర్మెంట్, వి.ఆర్.ఎస్ పేరుతో యాజమాన్యం బయటికి నెట్టివేసిందన్నారు. ప్లాంట్‌లో ముగ్గురు కార్మికులు పని చేయాల్సిన మూడు యంత్రాలను ఒకే కార్మికుడు నడుపుతున్నాడు. మాట్లాడితే చార్జిషీట్లు, వార్నింగ్ లెటర్లు ఇస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది. అసలు జీతాల్లో సగం జీతాలే చెల్లిస్తున్నారని అన్నారు. ఇప్పుడు పని చేస్తున్న కార్మికులు, ఆఫీసర్లను తొలగించి తక్కువ వేతనాలకు కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రైవేటు వారికి అప్పగించడానికే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేస్తున్నది. ప్రైవేట్ యాజమాన్యాలకు లాభాలు రావాలంటే ఉన్న కార్మికులను తొలగించాలి అనే విధానాన్ని కేంద్రం అమలుచేస్తున్నది. అందుకోసమే ప్రైవేటీకరించే ముందు ఈ పద్ధతులన్నీ కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం అమలుచేస్తున్నదని ఆయన ఆరోపించారు. . ఈ తప్పుడు పద్ధతులు ఆపి కార్మిక హక్కులను అమలు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని నరసింగరావు అన్నారు.

# ఒంటిమిట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

### వైభవంగా పుష్పయాగం నిర్వహణ



**ఒంటిమిట్ట,ఏప్రిల్6(ఆర్‌ఎన్‌ఎ):** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముంగింపుదశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన పుష్పయాగం అత్యంత వైభవంగా సాగింది. ఆదివారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం భక్తి భరితంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, ఆలయ శుద్ధి, నిత్యారాధనలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజాలు, చామంతులు, గన్నేరు, సంపంగి, మొగలి దళం వంటి పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 3 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి. ప్రకృతి వైపరీత్యాలు తొలగి భక్తులు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం



చేసుకునేం దుకు పుష్పయాగం నిర్వహిస్తారు. అలాగే నిత్యకైంకర్యాలలో తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ యాగాన్ని చేస్తారని అర్చకులు తెలిపారు. ఈ యాగం ద్వారా దోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు సదాశివ రావు, డిప్యూటీ ఈవో ప్రశాంతి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతతో హోటల్ పరిశ్రమ కుదేలు

### వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి... ప్రైవేట్ హోటల్స్ అసోసియేయన్ విజ్ఞప్తి

**విజయవాడ,ఏప్రిల్6(ఆర్‌ఎన్‌ఎ):** పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు రాష్ట్రంలోని హాస్పిటాలిటీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా స్టార్ హోటల్ విభాగంపై ప్రభావం చూపుతోందని ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు ఆష ప్రెసిడెంట్ ఆర్‌వి.స్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో ఇంధన ధరలు పెరగడంతో పరిశ్రమ ఖర్చు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రవాణా, విద్యుదుత్పత్తి, సరఫరా వ్యవస్థలు, మొత్తం సేవల నిర్వహణ వ్యయాలు పెరిగాయని, దీనివల్ల స్టార్ హోటళ్లలో ఆపరేటింగ్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ప్రధానంగా ఎల్‌పిజి సరఫరా అస్థిరత, ధరల పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. పలు హోటళ్లు సిలిండర్ రీఫిల్ ఆలస్యం, సరఫరా లోపాలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అవి ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవని, నిర్వహణ పరంగా సవాళ్లను కలిగిస్తున్నాయని తెలిపారు. కుకింగ్ ఆయిల్, రవాణా ఖర్చులు, ఇతర అవసరమైన




సరుకుల ధరలు పెరగడం వల్ల మెనూ ధరలను 20 నుంచి 30 శాతం వరకు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అయినప్పటికీ, వినియోగదారుల సంతృప్తి, సేవా ప్రమాణాలను నిలబెట్టడానికి హోటళ్లు కొంతభాగాన్ని స్వయంగా భరించే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. నిరంతర ఖర్చు పెరుగుదల లాభాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు హోటళ్లు పలు ఆపరేషనల్ చర్యలను చేపట్టాయని, వాటిలో వంట గది ప్రక్రియలను మెరుగుపరచడం, మెనూలను సరళీకరించడం, శక్తి వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితి పర్యాటక రంగంపై కూడా పరోక్ష ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. విమాన ఇంధన ధరలు పెరగడం వల్ల ఎయిర్ ఫేర్‌లు అధికమయ్యాయని, దీనివల్ల కార్పొరేట్, లీజర్ ట్రావెల్‌లో కొంత జాగ్రత్త దృక్పథం కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఆక్యుపెన్సీ స్థాయిలు స్థిరంగా ఉన్నప్పటికీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే డిమాండ్ తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్టార్ హోటల్ రంగం ప్రస్తుతం ఉద్యోగులను కొనసాగిస్తోందని, దీర్ఘకాలికంగా ఈ పరిస్థితి కొనసాగితే ఉద్యోగ స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఎల్‌పిజి, ధరల సమస్య ప్రస్తుతం హాస్పిటాలిటీ రంగాన్నీ ప్రభావితం చేస్తోన్న పేర్కొన్నారు. హోటల్ పరిశ్రమకు ఎల్‌పిజి సరఫరా నిరంతరంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ క్లిష్ట సమయంలో ఇన్‌పుట్ ఖర్చులను నియంత్రించేందుకు తగిన సహాయ చర్యలను చేపట్టాలని ఆషా విజ్ఞప్తి చేసింది. తక్షణ చర్యలు తీసుకుని పరిశ్రమ కాపాడాలని కోరారు.




తీవ్రమైన శని దోషములతో బాధపడేవారి బాధ వర్ణనాతీతం. ఆ బాధ అనుభవించిన వారికే తెలుస్తుంది. ఈ క్రింద తెలిపినవి చేస్తే బాధల నుండి విముక్తి లభించటమే కాకుండా శనిదేవుడు కృప తొందరగా కలుగుతుంది. ప్రతి ఆదివారమూ సాయంత్రం సమయంలో శమీవృక్షము (జమ్మిచెట్టు) చుట్టూ 18 సార్లు ప్రదక్షణములు చేసి ఆపై ఆ చెట్టు మొదట్లో ఒక ఇనుము ప్రమిదను ఉంచి ఆవనూనెతో ఎనిమిది వత్తులతో దీపారాధన చేయాలి. ఓం ఐం హ్రీం శ్రీం శనైశ్చరాయనమః అనే మంత్రాన్ని రోజూ 108 సార్లు జపం చేయాలి. ఆంజనేయ స్వామికి ఎనిమిది మంగళవారాలు 108 తమలపాకుల చొప్పున ఆకు పూజ చేయాలి. రావిచెట్టు కాండము మొది భాగంలో పంచదార పానకాన్ని కానీ, గేదెపాలను కానీ పోసి ఆ తరువాత శని ప్రార్ధన చేసి పానకం వలన నాని పోయిన ఆ చెట్టు మొదట్లోని మట్టిని రెండు వేళ్ళతో తీసుకుని నుదుట బొట్టు లాగా ధరిస్తే తొందరగా శని బాధల నుండి బయట పడవచ్చు. ప్రతి రోజూ ఇంటికి పశ్చిమ దిక్కులో ఇనుమ ప్రమిదలో కొబ్బరినూనెతో దీపారాధన చేయాలి. ప్రతిరోజూ ఉదయం భోజనం చేసేటప్పుడు అందులోని కొంతభాగం కాకికి పెట్టడం మరచిపోవద్దు.. ఇలా చేయడం వల్ల శని పీడా నివారణం తొందరగా కలుగుతుంది.




మన హిందూ సాంప్రదాయాల ప్రకారం ఏదైనా శుభకార్యం చేసేటప్పుడు తప్పకుండా ఆ కార్యంలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా, ఆ కార్యం దిగ్విజయంగా పూర్తవ్వాలని మొదటిగా ఆ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తారు.
ఈ విధంగా పూజలు నిర్వహించడం ద్వారా మన జీవితంలో ఏర్పడే సమస్యలు తొలగిపోయి సుఖ సంతోషాలతో ఉంటారని ఆధ్యాత్మిక పండితులు చెబుతున్నారు. కొన్నిసార్లు మన జీవితంలో ఎన్నో సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి సమస్యలకు పరిహారంగా వినాయకుడికి పూజలు నిర్వహించాలి. అయితే సంకష్టహర చతుర్దశి రోజు ఈ పూజలు చేయటం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. అయితే ఆరోజు ఎప్పుడు వస్తుంది? పూజ ఏ విధంగా చేయాలో ఇక్కడ తెలుసుకుందాం...
తిథులలో వినాయకుడికి ఎంతో ఇష్టమైనది చవితి. అయితే ఈ చవితి ప్రతి నెలలో రెండుసార్లు వస్తుంది. ఒకసారి అమావాస్య తరువాత, పౌర్ణమి తరువాత ఈ తిథులు వస్తాయి. అమావాస్య తర్వాత వచ్చే చవితిని వరద చతుర్థి అని అంటారు. అలాగే పౌర్ణమి తరువాత వచ్చే చవితిని సంకటహర చతుర్థి అని అంటారు. వరద చతుర్థి వ్రతాన్ని కేవలం వినాయకచవితి రోజు మాత్రమే నిర్వహించి పూజలు చేస్తారు. సంకటహర చతుర్థి వ్రతం మంగళవారం రోజున వస్తే దానిని అంగారక చతుర్థి అని కూడా అంటారు. ఇది ఎంతో శుభకరమైన చతుర్థి. ఈ రోజు వినాయకుడికి వ్రతం చేసేవారు రోజంతా కఠిన ఉపవాసాలు ఉండి పూజ చేయటం ద్వారా వారి జీవితంలో ఏర్పడినటువంటి కుజ దోషాలు తొలగి పోవడమే కాకుండా, చేసేటటువంటి పనులలో ఆటంకములు అన్ని తొలగిపోయి, ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో విజయాలను అందుకుంటారు. అయితే ఈ వ్రతాన్ని ఉదయం నుంచి ఉపవాసం ఉండి సాయంత్రం వేళల్లో ఈ వ్రతాన్ని నిర్వహించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి.




చదువు పేరు వినగానే మన మనసులో మదిలే దేవత సరస్వతి. తెల్ల చీరతో దర్శనమిస్తుంది. అంతే కాదు వాక్, బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం.. వీటన్నింటికీ అధి దేవతగా సరస్వతీ దేవిని పూజిస్తారు. కానీ చదువుల తల్లే కాక చదువులు స్వామి కూడా ఉన్నాడు. ఆయనెవరో ఇప్పుడు మనం తెలుసుకుందాం. విద్యను, వివేకాన్ని ఇచ్చే దేవుడు హయగ్రీవుడు అంటుంటారు మన పెద్దలు. మానవ శరీరానికి గుర్రపు తల ఉన్న హయగ్రీవుడిని హయ శీర్షిక అని కూడా అంటుంటారు. ఏపీలోని హిందూపురం, మచిలీపట్నాల్లో హయగ్రీవ ఆలయాలు కూడా ఉన్నాయి. వైష్ణవ సంప్రదాయంలో హయగ్రీవుడికి ప్రముఖ స్థానముంది. ఆయనకు మొత్తం నాలుగు చేతులు ఉంటాయి. అందులో పైరెండు చేతుల్లో శంఖు చక్రాలు ఉండగా.. కుడి చేతిలో అక్షర మాల, ఎడమ చేతిలో పుస్తకం ఉంటుంది. శ్రావణ పౌర్ణమిని హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. ఆ రోజు హయగ్రీవుడికి పూజ చేస్తే... చదువు బాగా అబ్బుతుందని ప్రజల నమ్మకం. అంతే కాదండోయ్ ఈ కింద స్తోత్రం పఠిస్తే మరింత మంచి జరుగుతుందట. హయగ్రీవ స్తోత్రం.. హయగ్రీవ హయగ్రీవ హయగ్రీవేతి వాదినం .. నరం ముంచంతి పాపాని దరిద్రమివ యోషితఃఎం 1 .. హయగ్రీవ హయగ్రీవ హయగ్రీవేతి యోపదేత్ .. తస్య నిస్సరతే వాణీ జహ్నుకన్యా ప్రవాహవత్.. 2 .. హయగ్రీవ హయగ్రీవ హయగ్రీవేతి యోధ్వనిః . వి శోభతే చ వైకుంఠ కవాటోద్ఘాటన ధ్వనిః .. 3 .. ఫలశ్రుతి : శ్లోకత్రయ మిదం దివ్యం హయగ్రీవ పదాంకితం .. వాదిరాజయతిప్రోక్తం పఠతాం సంపదాంప్రదం ...

## సూర్యుడి అనుగ్రహం కోసం ఆదివారం ఉపవాసం బెస్ట్..

### అన్ని పనులు సకాలంలో పూర్తి..?



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం తొమ్మిది గ్రహాలలో సూర్యుడిని రాజుగా పరిగణిస్తారు. సూర్యుడు ఒక వ్యక్తికి ఆనందం, అదృష్టం, ప్రతిష్ట, గుర్తింపుని అందిస్తాడు. జాతకంలో సూర్యుడు శుభప్రదంగా ఉంటే ఉన్నతమైన జీవితాన్ని గడుపుతారు. ఒకవేళ బలహీనంగా ఉంటే ఆరోగ్యంపై మాత్రమే కాదు, గౌరవం మొదలైన వాటిపై కూడా చెడు ప్రభావం ఉంటుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. జీవితంలో ఎన్ని ప్రయత్నాలు చేసిన విజయం సాధించకపోతే సూర్యుడిని పూజిస్తే పని జరుగుతుంది. హిందూ మతంలో ఆదివారం సూర్యుడికి అంకితం చేశారు. ఆయన అనుగ్రహం పొందడానికి ఆదివారం ఉపవాసం చేయడం గొప్ప మార్గం. కనీసం 12 ఆదివారాలు ఉపవాసం చేస్తే మీరు అనుకున్నది జరుగుతుంది. సూర్యదేవుని అనుగ్రహం పొందడానికి ప్రతిరోజూ ఉదయించే సూర్యునికి అర్ఘ్యం సమర్పించాలి. తరువాత ఆదిత్య హృదయ స్తోత్రాన్ని మూడుసార్లు పఠించడం. వీలైతే ఆదివారాల్లో ఎరుపు రంగు దుస్తులు ధరించడం మంచిది. ఉపవాసం చేస్తున్నప్పుడు ఆహారంలో ఉప్పును ఉపయోగించకూడదు. బెల్లంతో గోధుమ రొట్టె లేదా గోధుమ గంజిని మాత్రమే తీసుకోవాలి. ఆదివారం ఉపవాసం చేస్తే సూర్య భగవానుడి అనుగ్రహం లభించి ఆరోగ్యం మెరుగవుతుంది. సూర్యుడిని పూజించడం వల్ల కంటి సంబంధిత రుగ్మతలన్నీ తొలగిపోతాయి. సనాతన సంప్రదాయంలో ఏ దేవుడి అనుగ్రహం పొందాలన్నా మంత్రాలను పఠించడం చాలా ముఖ్యం. మీ జాతకంలో సూర్యుడు బలహీనంగా ఉండి అశుభ ఫలితాలను ఇస్తుంటే ఆదిత్య స్తోత్రాన్ని కచ్చితంగా పఠించాలి.

## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ సాహసోపేతం

### ట్రంప్‌కు నెతన్యాహు ప్రశంసలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ):** పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, అమెరికా చేపట్టిన సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని సురక్షితంగా కాపాడిన తీరును ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కొనియాడారు. ఇరాన్ సరిహద్దుల సమీపంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో, సాంకేతిక కారణాల వల్ల లేదా శత్రు దాడుల వల్ల అమెరికాకు చెందిన ఒక ఎఫ్-15 యుద్ధ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సైన్యం మెరుపు వేగంతో స్పందించి, ఇరాన్ గగనతలాన శోధించి ఆ విమానంలోని సిబ్బందిని ప్రాణాలతో కాపాడిన సంగతి తెలిసిందే. ఈ విజయంపై నెతన్యాహు స్పందిస్తూ.. ఇది అమెరికా సైనిక సామర్థ్యానికి, అధ్యక్షుడు ట్రంప్ దృఢ నిశ్చయానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'అమెరికన్ మిషన్ అత్యంత కచ్చితత్వంతో జరిగింది. పైలట్లను సురక్షితంగా తీసుకురావడంలో చూపిన ప్రతిభ అసాధారణం' అని ఆయన ప్రశంసించారు. ఈ క్లిష్ట సమయంలో అమెరికాకు ఇజ్రాయెల్ అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## కెసిఆర్ కార్యాలయంపై దాడి

### గజ్వేల్ బంద్‌తో మూతపడ్డ దుకాణాలు

**గజ్వేల్,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ):** గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు.గజ్వేల్ ఎమ్మెల్యే అధికార కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గజ్వేల్ బంద్‌లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

### మాజీ ఐపిఎస్ డిటి నాయక్‌తో కవిత భేటీ

హైదరాబాద్,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ): ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

### ఏ మేరకు అమలు చేశారు ప్రజలను అడగండి... కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**నల్లగొండ,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ):** కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలపై సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కువ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఫ్యాక్ష న్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో కాంగ్రె స్ దాడులకు తెగబడుతున్నదన్నారు. హామీలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ ప్రజానికానికి తెలుసని ఆయన పేర్కొన్నారు.



## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

### వెంటనే వారిని ఆదుకోవాలన్న మాజీమంత్రి వేముల

**నిజామాబాద్,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ):** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వరి, అరటి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు లేవని విమర్శించారు. వర్షాలకాలంలో సైతం పంట నష్టం జరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా పంట నష్టం జరిగినా, ఇప్పటి వరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని స్పందించలేకపోయారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇటీవల వడగండ్ల వానకు జిల్లాలోని సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, కామారెడ్డి జిల్లా బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కూరగాయలు దెబ్బతినగా, మామిడి కాయలు రాలిపోయాయి. సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు, దమ్మన్నపేట్, గోవింద్‌పల్లి, కేశారం, ధర్పల్లి, బెలియతండా, సిరికొండ మండలంలోని తాటిపల్లి, పెద్దవాల్గోట్, పందిమడుగు, కొండూర్, చీమన్‌పల్లీ, జినిగ్యాల తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కండ్ల ముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఇందల్వాయి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డులో అడ్డంగా చెట్లు నేలకూలాయి. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్‌లో రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యు త్‌షా క్‌తో మృత్యువాత పడ్డాయి. ఈదురుగాలులకు ఓ చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో స్తంభం విరిగి విద్యుత్ తీగలు తెగి ఇంటి వద్ద కట్టేసి ఉంచిన ఐదు గేదెలపై పడడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం.

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బిజెపి. జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు.



**జగిత్యాల, ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి):** బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదాన పునాదులపై అంత్యోదయ,ఏకాత్మ మానవత వాదం మూల సిద్ధాంతంగా క్రమశిక్షణ, అకుంఠితదీక్ష,అంకిత భావానికి ప్రతిరూపమై దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీగా బిజెపి అవతరించిందని అన్నారు. 1980 ఏప్రిల్ 6న పురుడుపోసుకున్న భారతీయ జనతా పార్టీ అంచలంచెలుగా ఎదిగిందని రెండు పార్లమెంట్ స్థానాలతో ప్రస్థానం ప్రారంభించిన పార్టీ ప్రస్తుతం మూడోసారి ముచ్చటగా అధికారంలోకి వచ్చి ప్రపంచానికే విశ్వ గురువుగా మారిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆర్థికంగా 11వ స్థానంలో ఉన్న మన దేశం మోడీ పరిపాలన దక్షత వల్లనే ఇప్పుడు నాలుగవ స్థానంలో ఉందన్నారు. మోడీ దౌత్య నీతి వల్లనే ప్రస్తుతం యుద్ధ సమయంలో కూడా భారతదేశానికి ఎగుమతులకు దిగుమతులకు ఎలాంటి ఆటంకం కలగడం లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్తలైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ,డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా అటల్జీ అద్వానీజి, మురళీ మనోహర్ జోషి లాంటి నాయకుల ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ బద్ధంగా మోడీ పాలన కొనసాగిస్తూ భారతదేశ ప్రజలను సుభిక్షంగా సురక్షితంగా కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి గుంటుకుల సదశివ్ ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి జుమ్మర్తి దివాకర్ ఇట్యాల రాము ఆముద రాజు ఇట్నేని రమేష్ పిండేరు భానుప్రియ గడ్డల లక్ష్మి కాయితీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ : కొత్త వెంకటేష్



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 06 (నేటి మన దేశమ్ ప్రతినిధి)** సిద్ధాంతిక నిబద్ధత తో క్రియాశీల రాజకీయాలు నెరుపుతూ ప్రజల మన్ననలు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని బోరబండ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొత్త వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం బోరబండ డివిజన్ సైట్ 2 కూడలిలో అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. గత 47 సంవత్సరాల క్రితం 1980 ఏప్రిల్ 6వ దేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అంత్యోదయ సిద్ధాంత ప్రాతి పదికన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అవినీతి రహిత పారదర్శకత పాలనతో దేశాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. రాబోవు రోజుల్లో యువత మహిళల మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గణేష్ గౌడ్, పాల్, అనూప్, శ్రీశైలం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ పై ప్రత్యేక దృష్టి.సీఎం రేవంత్ రెడ్డి

**-త్వరలో తొమ్మిడిహట్టి ప్రాజెక్ట్ ప్రారంభం.**



**అదిలాబాద్ ఏప్రిల్ 06 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** అదిలాబాద్ పై తమకు ప్రత్యేక దృష్టి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.పిప్రిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.గత పాలకులు నిర్లక్ష్యంతో అదిలాబాద్ వెనుకబడిందన్నారు.విద్యా , వైద్యం మీ ప్రాంతానికి ఇప్పటికీ సరిగ్గా అందుకోలేదని పేర్కొన్నారు.ప్రజల కోసమే ప్రజా పాలన తీసుకురావాలని పోరాడమన్నారు. రాజకీయాలకతీతంగాకు వెళ్తామని తెలిపారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించేలా త్వరలోనే తుమ్మిడిహట్టి నుంచి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని అన్నారు.గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కూలేశ్వరంగా మారిందని.. రూ.లక్షకోట్లు గోదావరి పాలయాయాన్ని పిప్పిరి బహిరంగసభలో విమర్శించారు.అలాగే జేయుఎన్ టు లోగా అదిలాబాదులో ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేస్తామని అన్నారు.ప్రాంత అభివృద్ధి కోసం నీతో నడుస్తూ మీతో కలుస్తా పిప్పిరి వేదికగా భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.అదిలాబాద్ ప్రజలు అమాయకులన్నారు.ఈ అడవి ప్రాంతంలో ఖణజ సంపద ఉందని ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అదిలాబాదు వెనుకబడి ఉందని... ఇంకా అదిలాబాద్ గుడిసెలో పూరి గుడేలలో ఉన్నాయన్నారు.విద్యా ,వైద్యం అభివృద్ధికై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు.

## బీజేపీ పాలనలో దేశం సుభిక్షం

**- అర్బన్ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్**



**వేములవాడ, ఏప్రిల్ 06: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ అర్బన్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో సుభిక్షంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, చీర్లవంచ ఉప సర్పంచ్ మచ్చ శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోక్కుల రమేష్, తిప్పరవేని రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనె భాస్కర్, సీనియర్ నాయకులు తుమ్మల రాజవ్వ, అంజన్న యాదవ్, చల్ల నరసయ్య, పోచంపల్లి భాను, మండల కార్యదర్శి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిప్పాపురం గోశాలలో స్వామివారి కోడెల పంపిణీ

**- ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి ఈవో**



**వేములవాడ, ఏప్రిల్ 06: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని తిప్పాపురం గోశాలలో మంగళవారం స్వామివారికి భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరగనున్నందున, పెద్ద సంఖ్యలో రైతులు, భక్తులు గోశాలకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. స్వామివారి కోడెలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు వాటిని సక్రమంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేపట్టారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి గోశాలలో ఉన్న కోడెల ఆరోగ్య పరిస్థితి, సంరక్షణ విధానం తదితర విషయాలను వెటర్నరీ డాక్టర్, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోడెల ఆరోగ్యం బాగుండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రైతులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## 22వ డివిజన్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దపల్లి ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్లో పోటీ చేసిన అభ్యర్థి కాంపల్లి రఘు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ, అలాగే ఈ ప్రోగ్రాం జిల్లాకు కన్వీనర్ మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ హాజరై జెండాను ఆవిష్కరించారు. పార్టీ సిద్ధాంతాలను ఆవిట్టి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏవిధంగా ఏర్పడిందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వ పథకాలు కింది స్థాయి వరకు చేరడమే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతమని వాళ్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ శివరామకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు రాజేష్ శర్మ, రామ్ అశోక్, చుక్కల రాములు, శ్రావణి, నాయకులు బుంగ మహేష్, చక్రవర్తి, దాసరి శ్యామ్, సురేష్, ప్రవీణ్, సందీప్, సతీష్, కౌసల్య, సుశీల వాణి, బస్తివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖనిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దపల్లి ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బల్మూరి వనిత, బీజేపీ రామగుండం ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 1980లో స్థాపించబడిన బీజేపీ నేటి రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగి దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, తడగొండ నర్సన్న, బి గోపాల్, రామగిరి నరేష్, వెల్తూరి రజిత – రాజయ్య, జనగామ సాగర్, ఇరుగురాల శివకుమార్, అంకరి భరత్, పాకాల నర్సింహ రెడ్డి, బియ్యాల మహేందర్, గోగుల రమేష్, అలకుంట మహేష్, కొట్టే నరేష్, సీతకారి గంగరాజు, మీస వికాస్, గణేష్, అంజి, ఆర్రోజు వంశీ, ఆకునూరి తిరుమల, పల్లపు సంపూర్ణ, తీగుట్ల నవీన్, బాలసాని సత్తయ్య, మాడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.
దేశ నిర్మాణమే బీజెపి లక్ష్యం – అదే బీజెపి విధానం

## బిజేపీ చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్



**జగిత్యాల, ఏప్రిల్ 6(నేటి మన దేశమ్ ప్రతినిధి):** ఏకాత్మ మానవవాద సిద్ధాంత పునాదులపై ఎర్పడిన భారతీయ జనతా పార్టీ దేశ నిర్మాణమే లక్ష్యమని అదే బీజెపి విధానమని కొక్కుల గణేష్ అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ వేడుకలను మోరపల్లి లో పార్టీ జెండా ను ఆవిష్కరించి ఘనంగా జరుపు కోన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ల స్ఫూర్తి తో 1980 లో రెండు సిట్లతో మొదలైన బిజెపి పార్టీ ప్రయాణం నేడు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్యకర్తలతో అతిపెద్ద పార్టిగా బిజెపి ఆవిర్భావించిందన్నారు. ఏకాత్మ మానవతవాదం, అంత్యోదయ సిద్ధాంతంతో దేశాభివృద్ధికి కృషి చేస్తున్నది బీజేపీ పార్టీ అని అన్నారు. అనంతరం స్విట్లు పంపిన చేసి 47 వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్నె నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు బొమ్మకంటి గంగాధర్, గడ్డం రమేష్, ముంజల శేఖర్ గౌడ్, తూకుంట్ల రాంరెడ్డి, మ్యాకల నారాయణ, సంకోజి భాస్కర్, బొమ్మ కంటి రాజన్న, మైదం దశరథం, కాలగిరి మోహన్ రెడ్డి, చిట్యాల వేణు, బండి సురేష్, పత్తిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎడమల రాజిరెడ్డి, మంగళారపు దుబ్బారెడ్డి గంగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సరానికి ముందస్తు నమోదు ర్యాలీ...




**హుస్నాబాద్ ఏప్రిల్ 06 నేటి మనదేశమ్ :** హుస్నాబాద్ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి మహేందర్ ఆధ్వర్యంలో రాబోయే( 2026-27 )విద్యా సంవత్సరానికి ముందస్తు విద్యార్థుల నమోదు కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 11వ, 15వ, 17వ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురుకుల స్థాయి సదుపాయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.17వ వార్డు కౌన్సిలర్ గాదపాక రవీందర్ మాట్లాడుతూ ఈ పాఠశాల మండలంలో అత్యుత్తమ ప్రమాణాలతో ఉన్న పాఠశాల అని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల వల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు.15వ వార్డు కౌన్సిలర్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలో ఆధునిక సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఐటి/ఐటిఈఎస్, ఆటోమోటివ్ వంటి వృత్తిపరమైన కోర్సులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాసులు, క్రీడలు, యోగా, కరాటే, విజ్ఞాన యాత్రలు, ఇండస్ట్రియల్ టూర్స్ వంటి అనేక సదుపాయాలు ఉన్నాయని వివరించారు. అలాగే రాబోయే సంవత్సరం నుంచి అల్పాహారం, షూస్, టైలు, బెల్టులు కూడా ప్రభుత్వంఅందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.నరేందర్, పి.లక్ష్మయ్య, ఎస్.రవీందర్, పి.రాజయ్య, వి.యుగంధర్ రెడ్డి, బి.మనోహర్, జి.రవీందర్, సత్యనారాయణ రెడ్డి, ఎం.వనమాల, కే.శ్వేత, టి.నవీన్ కుమార్, ఏ.రేణుక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములపై అక్రమాలు.

**విచారణ చేయాలి.. లేకపోతే ఆందోళన తప్పదు..**
**భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్**

**హుస్నాబాద్ ఏప్రిల్ 06 నేటి మనదేశమ్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ అవినీతి, ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు, అధికార దుర్వినియోగంపై జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు భారతీయ కిసాన్ సంఘం డివిజన్ ఇంచార్జ్ , హుస్నాబాద్ డెవలప్ మెంట్ సంఘం అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ భూములైన బురుజు స్థలంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత రికార్డులను పరిశీలించకుండా, పట్టాదారులు ఎవరు అన్నది నిర్ధారించకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్‌పై విజిలెన్స్, ఏసీబీ ద్వారా అక్రమ ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కమిషనర్ విధులకు విరుద్ధంగా హుస్నాబాద్‌లో పని చేస్తూ కరీంనగర్‌లో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని అన్నారు.పట్టణంలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, మున్సిపల్ వనరులను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లను బెదిరిస్తూ, అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేసి అక్రమంగా సంపాదిస్తున్నారని తెలిపారు.అక్రమ ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, ప్రభుత్వ భూములపై నిర్మాణాలకు సహకరించడం, పన్నుల విషయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ విషయాలపై రాష్ట్ర మున్సిపాలిటీ డైరెక్టర్, వరంగల్ ప్రాంతీయ అధికారి మరియు విజిలెన్స్ విభాగానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వచ్చే సోమవారం వరకు పూర్తి స్థాయి విచారణ చేపట్టకపోతే హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా, నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ ఫిర్యాదు విషయాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు.

## దేశంలో తిరుగులేని శక్తిగా బీజేపీ అవతరణ

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, ఏప్రిల్ 06: నేటి మన దేశమ్ ప్రతినిధి** గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం రోజున బిజెపి జెండా గద్దే ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను కేంద్రమంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలంతోనే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని, క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని, వరుసగా 3 సార్లు కేంద్రంలో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలాంత బిజెపిపై ఎనలేని విశ్వాసం తో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి , పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మ, ముత్యాల జగన్ రెడ్డి, సోమరాజు రెడ్డి, పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.


## సీఎం కు నేతల వినతి పత్రం



**ఆదిలాబాద్ ఏప్రిల్ 06 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** పట్టణాభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించి సహకరించాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డితో కలిసి సీయం కు వినతి పత్రమిచ్చారు.సోమవారం బజార్ హత్నూర్ మండలం పిప్రి లో సీయం సభకు హాజరై సభ అనంతరం సీయం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు.అభివృద్ధికి కావలసిన నిధులు పూర్తి నివేదికలతో అందించారు.




## డెకాయిట్ ఛాన్సుకి అదొక్కటే అడ్డంకి



ఎంత గ్యాప్ వచ్చినా పర్లేదు క్వాలిటీనే ముఖ్యమనే హీరో అడివి శేష్ కొత్త సినిమా డెకాయిట్ ఈ శుక్రవారం ఏప్రిల్ 10 థియేటర్లలో అడుగు పెట్టనుంది. ముందు రోజు ప్రీమియర్లు వేయాలా వద్దానే దాని మీద నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. కంటెంట్ మీద చాలా ధీమాగా అయితే ఉన్నారు. షానియేల్ డియో దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ కం ఎమోషనల్ డ్రామాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ కాగా భీమ్స్ సంగీతం సమకూర్చారు. ఇక అసలు విషయానికి వస్తే డెకాయిట్ కు చాలా సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఎందుకో చూద్దాం. మొన్న విడుదలైన బైకర్ మంచి టాక్ ఉన్నప్పటికీ మొదటి వీకెండ్ కే స్ట్రగులవుతుండగా రాకాస దాని కన్నా కాస్త మెరుగ్గా వేగంగా బ్రేక్ ఈవెన్ వైపు వెళ్తోంది. అయితే ఈ రెండు యునానిమస్ టాక్ తెచ్చుకోలేదు. డీసెంట్ టాక్స్ తోనే రన్ అవుతున్నాయి. ఇంకా దూకుడు పెంచుతాయని అనుకోవడానికి లేదు. సో డెకాయిట్ కు శర్వా, సంగీత్ వల్ల వచ్చిన ఇబ్బంది అయితే లేదు. ఇక డెకాయిట్ తో పాటుగా అదే రోజు రెండు డబ్బింగ్ సినిమాలు వస్తున్నాయి. మొదటిది ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ. కృతి శెట్టి హీరోయిన్ కాగా విఘ్నేష్ శివన్ దర్శకుడు. ఎందుకో కంటెంట్ పరంగా ఇది ఆడియన్స్ లో ఏమంత ఆసక్తి రేపలేకపోతోంది. టెక్నాలజీ ప్రపంచంలో ప్రేమకథలు ఎలా ఉంటుందనే పాయింట్ టచ్ చేసిన దర్శకుడు వాటిని ఎంత కన్విన్సింగ్ గా చూపిస్తారనేది ఫలితాన్ని శాసించనుంది. ఓపెనింగ్స్ వరకు ప్రదీప్ ఇమేజ్ పని చేస్తుంది. అర్థం కాని మలయాళం పేరు పల్లి చట్టంబిని టైటిల్ గా పెట్టుకుని వస్తున్న టోవినో థామస్ ఈసారి సీరియస్ ఇష్యూనే తీసుకున్నాడు కానీ నేటివిటీ పరంగా మనవాళ్లకు ఎంత కనెక్ట్ అవుతుందో చెప్పడం కష్టమే. కయదు లోహర్ హీరోయిన్ కావడం కొంత ప్లస్ అవుతోంది. అంచనాల పరంగా దీని మీద టాలీవుడ్ జనాలకు ఆసక్తి కలగాలంటే రిలీజ్ రోజు ఎక్స్ ట్రాడినరి టాక్ రావాల్సిందే. సో అన్ని రకాలుగా డెకాయిట్ కు మంచి గ్రౌండ్ దొరుకుతోంది. దాని మీద భారీ ఇన్నింగ్స్ ఆడటమే మిగిలింది. కాకపోతే డెకాయిట్ కు వచ్చిన చిక్కు ఒక్కటే. ఐపీఎల్ మంచి ఊపులో ఉంది. ఆ మేనియా నుంచి జనాన్ని బయటికి లాకొచ్చి థియేటర్లకు వచ్చేలా చేయడం అడివి శేష్ బృందానికి సవాలే.

## అవును... కళ్యాణ్ రామ్ సరసన ఆమెనే



అనిల్ రావిపూడి సినిమాలో ఛాన్స్ అంటే తెలుగులో అంతకుమించిన బంపరాఫర్ లేదన్నట్లే. హిట్ మెషీన్‌గా పేరు తెచ్చుకున్న అనిల్.. ఇప్పటిదాకా అపజయం అన్నదే లేకుండా సాగిపోతున్నాడు. ఒక్క 'ఎఫ్-3' మాత్రమే ఓ మోస్తరు ఫలితంతో సరిపెట్టుకుంది కానీ.. ఇప్పటిదాకా అనిల్ తీసిన మిగతా సినిమాలన్నీ హిట్లు, సూపర్ హిట్లు, బ్లాక్‌బస్టర్లే. ఆయన సినిమాలో నటిస్తే ఒక సక్సెస్ జమ అయినట్లే. అందులోనూ చాలా ఏళ్లుగా హిట్ అన్నదే లేక ఇబ్బంది పడుతున్న ఆర్టిస్టులకు అనిల్ ఛాన్స్ ఇస్తే వాళ్ల ఆనందానికి అవధులు ఉండవు. ఇప్పుడు కన్నడ భామ కృతి శెట్టి ఇదే ఆనందంలో ఉంది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కలయికలో అనిల్ తీయబోతున్న కొత్త సినిమాలో కృతిని ఒక కథానాయికగా ఎంచుకున్నట్లు ఇంతకుముందే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడా విషయం అధికారికం అయింది. కృతి కథానాయికగా నటించిన తమిళ చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' తెలుగు ప్రి రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన అనిల్.. తన తర్వాతి చిత్రంలో కృతి నటించనున్న విషయాన్ని ధ్రువీకరించాడు. ప్రచారంలో ఉన్నట్లే కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి కనిపించనున్నట్లు కూడా అనిల్ వెల్లడించాడు. దీంతో ఇక ఈ చిత్రంలో వెంకీ సరసన ఎవరన్నదే తేలాల్సి ఉంది. ఈ పాత్రకు కీర్తి సురేష్ పేరు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగులో 'ఉప్పెన' లాంటి బ్లాక్ బస్టర్ మూవీతో కథానాయికగా పరిచయం అయి.. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు లాంటి సక్సెస్ ఫుల్ చిత్రాల్లో నటించిన కృతికి.. ఆపై వరుసగా ఫ్లాపులే ఎదురయ్యాయి. ఆమె ఫ్లాపుల పరంపర ఇప్పటికే అరడజనుకు చేరుకుంది. 'ఎల్ఐకే' అయినా హిట్ అందిస్తుందేమో అని ఆమె ఎదురు చూస్తోంది. వరుసగా రెండు సంక్రాంతి పండుగలకు 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలతో భారీ విజయాలందుకున్న అనిల్.. ఇప్పుడు తీయబోయే సినిమాతో మరోసారి సంక్రాంతినే టార్గెట్ చేయబోతున్నాడు

## రైటర్ గారు... చేదుగా ఉన్నా నిజమే చెప్పారు



రచయిత బీవీఎస్ రవి ఒక్కోసారి బాగా ఓపెన్ అయిపోతారు. ఉన్నది ఉన్నట్టు చెప్పేస్తారు. తాజాగా మా ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దురంధర్ ని టాలీవుడ్ లో కనక తీస్తే అయిదు వందల కోట్లు ఖర్చు పెట్టించి, క్వాలిటీ తక్కువగా ఉన్న ప్రోడక్ట్ చేతిలో పెడతారని, పరిస్థితులు అలా తయారయ్యాయని కుండబద్దలు కొట్టేశారు. అయన ఫలానా సినిమా గురించని ఉదాహరణలు చెప్పలేదు కానీ కొంచెం ప్రాక్టికల్ గా ఆలోచిస్తే అందులో ఎంత చేదు నిజం ఉందో అర్థమవుతుంది. నిజమే. మనోళ్లు గ్రాండియర్ల మీద పెడుతున్న దృష్టి కంటెంట్ల మీద పెట్టరు. ఒక ప్యాన్ ఇండియా మూవీ అయిదు సంవత్సరాలు తీస్తారు. తీరా చూస్తే మూడో రోజే థియేటర్లు ఖాళీ. ఇంతోటి దానికి మళ్ళీ సీక్వెల్ ఉందంటూ చివర్లో శుభం కార్డు దగ్గర ట్విస్టు. అదిచ్చిన నష్టాలకు సదరు నిర్మాత హైదరాబాద్ రావడమే మానేశారు. తెరనిండా స్టార్ క్యామియోలు నిండిపోయిన ఇంకో డివోషనల్ మూవీ అద్భుతాలు చేస్తుందనుకుంటే ఆయాసంతో రెండో వారమే వెనక్కు వచ్చేసింది. ఇక్కడ చెప్పింది రెండింటి గురించే కానీ చెప్పుకుంటూ పోతే ఇలాంటివి బోలెడు వస్తాయి. దురంధర్ కేవలం రెండేళ్లలో రెండు వందల యాభై కోట్లతో తీసి మూడు నెలల్లో రెండు భాగాలు రిలీజ్ చేశారు దర్శకుడు ఆదిత్య ధార్. కట్ చేస్తే మొత్తం కలిపి మూడు వేల కోట్ల గ్రాస్ దాటిపోయేలా ఉంది. ఇంత చేసి ఇదేమైనా ఫాంటసీ మూవీనా అంటే కాదు. జానపదమా అంటే కాదు. అసలు మనకు సంబంధమే లేని శత్రుదేశం పాకిస్థాన్ బ్యాక్ డ్రాప్ లో తీసిన ఏడున్నర గంటల స్పై డ్రామా. బీవీఎస్ రవి అన్నట్టు తెలుగు దర్శకులు ఫోకస్ పెట్టాల్సింది ఇలాంటి క్వాలిటీ మీదే. ఎంతసేపూ ఎలివేషన్లు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్లతో హీరోయిజం చూపించే కథలు కాకుండా ఆడియన్స్ కి త్వరగా కనెక్ట్ అయ్యేలా డ్రామాలు ఆవిష్కరించాలి. రాజమౌళి, సుకుమార్ తరహాలో ప్రతిఒక్కరు కష్టపడాలి. అంతే తప్ప క్రేజ్ ఉంది కదాని కాంబినేషన్ సెట్ కాగానే సెట్స్ వైపు పరుగులు పెట్టకూడదు. దీని వల్ల నిర్మాతలకు జేబులకు చిల్లులు పడటం తప్ప కాసుల జల్లులు కురవవు.

## తెలుగులో డబ్బింగ్ చెప్పి, వెనక్కి తగ్గిన హీరో



ఎప్పుడు ఎవరి కెరీర్ ఎలా మలుపు తిరుగుతుందో చెప్పలేం. తమిళ కుర్రాడు ప్రదీప్ రంగనాథన్‌కు... నాలుగేళ్ల ముందు వరకు తమిళనాడులోనే పెద్దగా పాపులారిటీ లేదు. కానీ ఇప్పుడు అతను మూడు వంద కోట్ల సినిమాలు ఇచ్చిన హీరో. అటు తమిళఃలోనే కాక.. ఇటు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించాడు ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ స్వీయ దర్శకత్వంలో నటించిన లవ్ టుడేతో సెన్సేషన్ క్రియేట్ చేసిన అతను.. తర్వాత డ్రాగన్, డ్యూడ్ చిత్రాలతోనూ విజయాలందుకున్నాడు. ఇప్పుడు ఎల్ఐకే చిత్రంతో ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. తెలుగులో తన ఫాలోయింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, డబ్బింగ్ విషయంలో ఎంతో జాగ్రత్త పడుతున్నాడు ప్రదీప్. అలాగే ప్రమోషన్లకు కూడా గట్టిగా చేస్తున్నాడు. అంతటితో ఆగకుండా ఎల్ఐకేకు తనే సొంతంగా డబ్బింగ్ కూడా చెప్పుకోవాలని అనుకున్నాడట ప్రదీప్. కానీ తన వాయిస్ కుదరకపోవడంతో వెనక్కి తగ్గినట్లు వెల్లడించాడు. ఇటీవల రిలీజ్ చేసిన ఎల్ఐకే టీజర్లో వినిపించింది తన వాయిసే అని వెల్లడించాడు ప్రదీప్. తననే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోమని దర్శకుడు విఘ్నేష్ శివన్ చెప్పడంతో తాను ఆ ప్రయత్నం చేసినట్లు ప్రదీప్ తెలిపాడు. కానీ తన వాయిస్ విన్న కొంతమంది తెలుగు ప్రేక్షకులు.. బాగా ట్రై చేశావు, కానీ ఇంకెప్పుడూ ట్రై చేయకు అని సలహా ఇచ్చినట్లు సరదాగా వ్యాఖ్యానించాడు ప్రదీప్. తన డబ్బింగ్ సరిగా కుదరకపోవడంతో ఈసారికి మళ్లీ వాసు సర్‌తోనే తన పాత్రకు డబ్బింగ్ చెప్పించినట్లు ప్రదీప్ వెల్లడించాడు. ఐతే తాను ఇంతటితో ఆగిపోనని.. మళ్లీ ప్రయత్నిస్తానని.. తెలుగు మీద పట్టు సాధించి అందరూ మెచ్చేలా భవిష్యత్తులో తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకుంటానని ధీమా వ్యక్తం చేశాడు ప్రదీప్. ఉప్పెన భామ కృతి శెట్టి కథానాయికగా నటించిన ఎల్ఐకేలో ఎస్.జె.సూర్య విలన్ పాత్ర చేశాడు. నయనతార నిర్మాత. 20240లో జరిగే కథతో ఈ సినిమా తెరకెక్కింది. షూట్ మొదలైన రెండేళ్ల తర్వాత ఈ చిత్ర విడుదలవుతోంది.



# బిజినెస్ న్యూస్



## జియో నుంచి రూ.339తో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్



ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్ ను తీసుకొచ్చింది. రూ.339 రీఛార్జితో క్యాలెండర్ మంత్ వ్యాలిడిటీని అందిస్తోంది. అంటే ఒకసారి రీఛార్జి చేసుకుంటే మళ్లీ వచ్చే నెల అదే తేదీన (నెలలో ఉన్న రోజులతో సంబంధం లేకుండా) రీఛార్జి చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న అందరి యూజర్ల కోసం ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. క్యాలెండర్ మంత్ వ్యాలిడిటీ, అదనపు టాక్‌టైమ్ కోరుకునేవారికి ఈ ప్లాన్ మంచి ఎంపిక. జియో కొత్త రూ.339 ప్లాన్‌తో రోజుకు 1.5 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, అపరిమిత కాల్స్ లభిస్తాయి. జియో టీవీ, జియో టీవీ ఏఐ క్లౌడ్ యాప్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. ఈ ప్లాన్‌లో ఇతర ఓటీటీ సదుపాయాలను జియో కల్పించకపోవడం గమనార్హం. దాదాపు ఇవే ఆఫర్లతో రూ.319 ప్లాన్‌ను జియో అందిస్తోంది. కానీ, రూ.339 ప్లాన్‌లో అదనంగా రూ.14.95 టాక్‌టైంను ఆఫర్ చేస్తోంది. దీన్ని అంతర్జాతీయ కాల్స్, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చు.

## 350 సీసీ ఇంజిన్‌తో ట్రయంఫ్ బైక్స్.. మోడల్స్, ధరల వివరాలు ఇవీ..

బ్రిటీష్ మోటార్ సైకిల్ కంపెనీ ట్రయంఫ్ (ఁతీఱబఎజూష్ఞ) భారత్‌లో తన వాహన ఫోర్ట్‌ఫోలియోను అప్‌డేట్ చేసింది. గతంలో 400 సీసీ ఇంజిన్‌తో పలు మోడళ్లను లాంచ్ చేసిన ఆ కంపెనీ.. తాజాగా 350 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో కొత్త మోటార్ సైకిళ్లను లాంచ్ చేసింది. 350సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన మోటార్ సైకిళ్లపై తక్కువ జీఎస్టీ పడుతుండడంతో ఆ మేర ఇంజిన్ సామర్థ్యాన్ని తగ్గిస్తూ స్పీడ్ 400, స్పీడ్ టీ4, థ్రక్స్‌టన్ 400, స్క్రాంబ్లర్ 400, స్క్రాంబ్లర్ 400శజ మోడళ్లను లాంచ్ చేసింది. ఇంజిన్ సామర్థ్యాన్ని తగ్గించినప్పటికీ అదే పేరును కొనసాగించింది. గతంతో పోలిస్తే కొన్నింటి ధరలను తగ్గించగా.. మరికొన్నింటి ధరలు పెరిగాయి.

ట్రయంఫ్ స్పీడ్ టీ4: గతంలో 398 సీసీ సామర్థ్యంతో తీసుకొచ్చిన స్పీడ్ టీ4ను ఈసారి 349 సీసీ సామర్థ్యంతో విడుదల చేశారు. ధర మాత్రం రూ.1.95 లక్షలుగా నిర్ణయించారు. ధరలో ఎలాంటి మార్పూ చేయలేదు.




ట్రయంఫ్ స్పీడ్ 400: ట్రయంఫ్ స్పీడ్ 400 మోడల్ ధరను గతంతో పోలిస్తే రూ.7 వేలు తగ్గించి రూ.2.31 లక్షలుగా నిర్ణయించారు. గత ఇంజిన్ 40 హెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేయగా.. కొత్త బైక్ 37 హెచ్‌పీని ఉత్పత్తి చేస్తుంది.

ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400: ఈ మోడల్‌పై గతంతో పోలిస్తే ధరను రూ.10,736 మేర తగ్గించారు. 349 సీసీ ఇంజిన్, 37 హెచ్‌పీ పవర్‌తో తీసుకొచ్చారు.

ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400 శజ: కొత్త స్క్రాంబ్లర్ 400 శజ ధర రూ.2.98 లక్షలుగా నిర్ణయించారు. గతంతో పోలిస్తే ఎక్స్‌షోరూమ్ ధర రూ.1,793 మేర పెరిగింది. డిజైన్‌లో పెద్దగా మార్పులు చేయలేదు.

ట్రయంఫ్ థ్రక్స్‌టన్ 400: కొత్త థ్రక్స్‌టన్ 400ను రూ.2.65 లక్షల వద్ద లాంచ్ చేశారు. గత మోడల్‌తో పోలిస్తే ధరను రూ.11వేలు తగ్గించారు. ఇందులోని 349 సీసీ ఇంజిన్ 40 హెచ్‌పీ పవర్‌ను, 32 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. గతంలో 42 హెచ్‌పీ, 37.5 ఎన్ఎంగా ఉండేది.

## సీజ్ ఫైర్‌పై ఆశలు.. నష్టాల నుంచి భారీ లాభాల్లోకి సూచీలు



దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు యూటర్న్ తీసుకున్నాయి. సోమవారం ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చాయి. అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు మార్కెట్ రికవరీకి దోహదం చేశాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి 1378 పాయింట్ల మేర కోలుకుంది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.427 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 73,477.53 (క్రితం ముగింపు 73,319.55) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 72,728.66 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. కాల్పుల విరమణకు సంబంధించిన వార్తలు రావడంతో లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 74,207.46 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 787.30 పాయింట్ల లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 255.15 పాయింట్ల లాభంతో 22,968.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 93.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్‌ఫార్మా స్టాక్స్ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4689 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలు: పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ కోసం ఒక ఒప్పంద ప్రణాళిక సిద్ధమైనట్లు వచ్చిన వార్తలు ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్యం మళ్లీ ప్రారంభమయ్యే అవకాశం ఉండటం మార్కెట్‌కు పాజిటివ్‌గా మారింది.

తగ్గిన క్రూడాయిల్: శాంతి చర్చల వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల కంటే దిగువకు చేరింది. ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థకు, ద్రవ్యోల్బణం నియంత్రణకు ఉపకరిస్తుంది.

పుంజుకున్న రూపాయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యల వల్ల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 93.04 స్థాయికి వచ్చింది. కరెన్సీ మార్కెట్‌లో ఒడుదొడుకులు తగ్గడం స్టాక్ మార్కెట్ రికవరీకి దోహదపడింది. దీనికితోడు ఆసియా మార్కెట్లైన జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి రాణించడమూ మన మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది.

## అరుదైన మైలురాయి చేరుకున్న అమూల్..
### ఏడాదిలో లక్ష కోట్ల వ్యాపారం




దేశంలో డైరీ ఉత్పత్తుల్లో అగ్ర సంస్థగా ఉన్న అమూల్ అరుదైన ఘనత సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల వ్యాపార సంస్థగా నిలిచింది. ఈ ఏడాది సంస్థ ఏకంగా 11 శాతం వృద్ధి సాధించింది. అమూల్.. గుజరాత్‌కు చెందిన సంస్థ. ద గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జీసీఎంఎంఎఫ్) సంస్థ అమూల్ బ్రాండ్‌తో వ్యాపారం నిర్వహిస్తుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధితో, లక్ష కోట్లకుపైగా వ్యాపారాన్ని నిర్వహించినట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సంస్థ ఇంతకుముందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.90,000 కోట్ల వ్యాపారం సాధించింది. ఇప్పుడు దీన్ని అధిగమించి, భారీ లాభాలతో లక్ష కోట్లు దాటింది. అమూల్.. దేశంలో టాప్ డైరీ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ సంస్థ దాదాపు 1,200 రకాల ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేస్తోంది. ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన మార్కెటింగ్ వ్యూహాల్ని మార్చుకుంటూ వస్తోంది. ఈ ఫెడరేషన్‌లో 18 జిల్లా కో ఆపరేటివ్ సంస్థలు కూడా సభ్యత్వం కలిగి ఉన్నాయి. భారీ లక్ష?న్ని చేరుకున్న సందర్భంగా జీసీఎంఎంఎఫ్ చైర్మన్ అశోక్‌భాయ్ చౌదరి స్పందించారు. లక్షలాది మంది వినియోగదారులు, నిరంతరం శ్రమించే 36 లక్షల మంది రైతుల నమ్మకం కారణంగా ఈ విజయం సాధ్యమైందన్నారు జీసీఎంఎంఎ సంస్థ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా అతిపెద్ద డైరీ సంస్థ. ఇందులో 36 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. పాలు, పాల ఉత్పత్తుల్ని 50కిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. స్పెయిన్ సహా యూరప్ దేశాల్లో, అమెరికాలోనూ వ్యాపారం చేస్తోంది. రోజూ 31 మిలియన్ లీటర్ల పాలను సేకరిస్తోంది. సంవత్సరానికి 24 బిలియన్ల ప్యాకెట్లు విక్రయిస్తోంది. వీటిలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్ క్రీమ్ వంటి పలు పదార్థాలున్నాయి.

# దేవునిపల్లిలోని కల్కి నగర్ కాలనీలో జూదం స్థావరంపై పోలీసుల మెరుపు దాడి: 9 మంది అరెస్ట్

**రూ. 26,770 నగదు, 8 వాహనాలు, 9 మొబైల్స్ స్వాధీనం**

**అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**




**కామారెడ్డి,ఏప్రిల్ 06.(నేటి మనదేశం ప్రతినిధి)**జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది జీవితాలను చిన్నాభిన్నం చేసే ఒక మహమ్మారి. క్షణికమైన ఆశతో, కష్టపడకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో జూదం వైపు అడుగులు వేసే వారు తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. ఒక్క రూపాయి గెలిస్తే వంద రూపాయలు పోగొట్టుకునే ఈ వ్యసనం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సమాజంలో గౌరవాన్ని కోల్పోవడమే కాకుండా, మానసిక ప్రశాంతతను, ఆర్థిక స్థిరత్వాన్ని జూదం దూరం చేస్తుంది. ముఖ్యంగా యువత ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, కష్టార్జితాన్ని నమ్ముకున్నప్పుడే గౌరవప్రదమైన మరియు సుఖమయమైన జీవితం సాధ్యమవుతుంది.వివరాల్లోకి వెళ్తే: కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు జూదరులపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కల్కి నగర్ ప్రాంతంలో సాగుతున్న జూదం స్థావరంపై స్పెషల్ టీమ్ మరియు దేవునిపల్లి పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నిందితుల నుండి భారీగా నగదు మరియు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 26,770 నగదుతో పాటు, 9 మొబైల్ ఫోన్లు, 6 స్కూటీలు మరియు 2 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులందరిని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ రూపంలోనైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. జూదం, పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక పనులు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీయడమే కాకుండా సామాజిక అశాంతికి కారణమవుతున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుని తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.అక్రమ కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళల భద్రతపై షిటీం నిరంతర నిఘా

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**

**- విద్యాసంస్థల్లో ఇవ్‌టీజింగ్, పోక్సో, ర్యాగింగ్ పై అవగాహన**

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 06: నేటి మన దేశం ప్రతినిధి** మహిళల,విద్యార్థినుల భద్రతను కాపాడేందుకు జిల్లాలో షీ టీమ్ బృందం నిరంతరం చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు.ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మహిళలకు, విద్యార్థినులకు సూచించారు.మార్చ్ నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటూ 03 ఎఫ్ఐఆర్, 04 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది. మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వ్యక్తులను గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.మహిళలు, విద్యార్థినులు ఎక్కడైనా వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు,బస్టాండ్ లు ,విద్యాసంస్థలు,ఉద్యోగ ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, వెంబడించినా వెంటనే షీ టీమ్‌కు నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని, ప్రతి ఫిర్యాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.షీటీమ్ బృందం జిల్లాలో ఉన్న విద్యాసంస్థలు , ప్రజా ప్రదేశాల్లో ర్యాగింగ్,ఇవ్‌టీజింగ్,పోక్సో, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని, ముఖ్యంగావిద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు

# ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వేములవాడ, ఏప్రిల్ 06: నేటి మన దేశ మ్ ప్రతినిధి** వేములవాడ పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆయన మాట్లాడుతూ 1980లో స్థాపించబడిన బీజేపీ కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమై, ప్రస్తుతం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతూ వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం పార్టీ ఎదుగుదలకు నిదర్శనమని తెలిపారు. దేశం, ధర్మం కోసం కట్టుబడి పనిచేసే పార్టీగా బీజేపీ నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమాన్లు, బోనాల శివ, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, నేరేళ్ల సాయి, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, కేసరి యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎ.జీ.ఎం ముద్రకోల రాజు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీ చైతన్య పాఠశాల ఉన్నత విద్యను అందిస్తుందని, తల్లిదం డ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆకునూరీ వెంకటేష్, డిన్ రవీందర్, ఇన్చార్జిలు శేఖర్,ఓదెలు దివ్య పూర్ణిమ బాబు రెడ్డి, సుహిత నరేందర్ శ్రీకాంత్ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం: తోటకూర వజ్రేష్ యాదవ్



**కీసర, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. సోమవారం మల్కాజిగిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్ తిమ్మాయిపల్లి, యాదగిరిపల్లిలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొని యజమానులతో గృహప్రవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన గృహనిర్మాణ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి కుటుంబం సొంత ఇంటి లక్ష్యం సాధ్యమవుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోళ్ల కృష్ణ యాదవ్, రామిడి విజయరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జూపల్లి రవీందర్, మధుసూదన్ రెడ్డి, రమేష్ గుప్తా, తటాకం లక్ష్మణ్ శర్మ, మచ్చని జంగయ్య యాదవ్, రాయల శ్రావణ్ కుమార్ గుప్తా, దయానందం గౌడ్, పన్నాల బుచ్చిరెడ్డి, యూనిటీ కృష్ణారెడ్డి, చినిగిరి నరసింహ, సత్తిరెడ్డి మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, చర్లపల్లి కృష్ణారెడ్డి, కొండల్ చారి, భాను చారి, శివలింగాల, ఏలూరు శ్రీనివాస్, బక్కని నర్సింగరావు, మల్లారపు సురేష్ గౌడ్, బండారి ఐలేష్ గౌడ్, కోకటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ యాదయ్య, ఎం. ఆంజనేయులు, హరిబాబు గౌడ్, బి. మల్లేష్ యాదవ్, చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, దాయరా బాలనరసింహ, సత్యనారాయణ, పుట్ట పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక బుకింగ్‌కు ఆన్‌లైన్ విధానం తప్పనిసరి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 06: నేటి మన దేశమ్ ప్రతినిధి** జిల్లాలో నిర్మాణదారులు ఇసుక అవసరాలకు ఇకపై తప్పనిసరిగా మన ఇసుక వాహనం ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ అప్లికేషన్, వెబ్‌సైట్ ద్వారా నిర్మాణదారులు తమకు అవసరమైన ఇసుకను ఎంపిక చేసుకుని సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అవసరమైన పత్రాలు సమర్పిస్తే ఇసుక పొందవచ్చని వివరించారు.జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్‌ల నుంచే ఇసుక సరఫరా జరుగుతుందని, ఇంతవరకు అమల్లో ఉన్న నేరుగా కూపన్లు ఇచ్చే విధానాన్ని రద్దు చేసినట్లు స్పష్టం చేశారు. ఆన్‌లైన్ విధానం అమలుతో ఇసుక కేటాయింపు, రవాణా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకునే సౌకర్యం కల్పించడంతో అక్రమ రవాణా నియంత్రణకు దోహదం అవుతుందని తెలిపారు.ఇసుక బుకింగ్‌కు అవసరమైన పత్రాలుగా గృహ నిర్మాణ అనుమతి, సంబంధిత అధికారుల ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. అప్లోడ్ చేసే పత్రాలు పీడీఎఫ్ లేదా జేపీజీ ఫార్మాట్‌లో 200 కేబీ లోపల ఉండాలని సూచించారు.ఇంకా వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్లు 040-23120421, 8333923732 లేదా హెల్ప్ డెస్క్ సంప్రదించవచ్చని తెలిపారు.నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపునిచ్చారు.

# నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం.


**ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు, ఏప్రిల్:6(నేటిమన దేశమ్ ప్రతినిధి )**నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు.సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద "ఈట్ రైట్ వాక్ "ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు "ఈట్ రైట్ వాక్ "ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు.మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి సి హెచ్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, సి.హెచ్.సి వైద్యాధికారి సురేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మున్సిపాలిటి వైస్ చైర్మన్,ఆసియా షాహిన్, కౌన్సిలర్లు, గుగ్గిళ్ళ దివ్య, గజ్జల సుస్మిత, నల్లెల్ల స్వాతి, పోరిక రాజు,మహమ్మద్ కుత్బుద్దిన్, ఏపిఎం శ్రీనివాస్, సీసీ మల్లా చారి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వనివారు ఈనెల ది 15. 0 4. 20 26 లోపు ఆన్లైన్ చేసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటిమన దేశమ్ ప్రతినిధి) ఏప్రిల్ 6** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వనివారు ఏప్రియల్ 15వ తేదీ లోపల మీసేవ యాప్ ద్వారా గాని జీవన్ ప్రమాణం ద్వారా గాని ఆన్లైన్లో భద్రాచలం ఎస్ టి ఓ శ్రీమతి సుభద్ర కి అందజేయాలని లేనియెడల ఈనెల లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వనటువంటి వారి పెన్షన్లు ని లి చి పో తా య ని తెలియజేశారూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు ఇంకను 153 మంది ఇవ్వవలసిన వారి లిస్టు ఎస్ టి ఓ శ్రీమతి టి సుభద్ర అందజేశారు.ఈ లిస్టు భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉన్నది.కావున ఇంకనూ ఇవ్వవలసిన వారు లిస్టులో సరిచూసుకొని 15వ తేది లోపల లైఫ్ సర్టిఫికెట్స్ ఇవ్వవలసినదిగా కోరుతూ ఏప్రిల్ 15 దాటిన యెడల ఇవ్వనటువంటి వారి పెన్షన్లు నిలిచిపోతాయని తెలిపారు. కావున పెన్షనర్స్ మిత్రులు త్వరితగతిన అందజేసి పెన్షన్లు పొందాలని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికా రి. ది. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షులు , కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ,డి కృష్ణమూర్తి కోశాధికారి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్. 06.04.2026 నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**ఎంఈఓ కమలాకర్**



**శామీర్‌పేట, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యంతో చదివి భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని శామీర్‌పేట్ మండల విద్యాధికారి ఆర్. కమలాకర్ సూచించారు. స్వయం పరిపాలన కార్యక్రమం మరియు 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా సింగాయిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ 5వ తరగతి విద్యార్థులు మంచి ప్రగతితో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. వేణు, బి. మురళి, జి. అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు ఆస్తిపన్ను చెల్లిస్తే 5% రాయితీ: కమిషనర్ చంద్రశేఖర్

**శామీర్‌పేట , ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026--27)కు సంబంధించిన ఆస్తిపన్నును ఈ నెల చివరి లోపు చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆస్తిపన్నును సంబంధిత బిల్ కలెక్టర్లకు లేదా మున్సిపల్ కార్యాలయంలోని కలెక్షన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి రసీదు పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ-సేవ, మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా చెల్లింపు సౌకర్యం ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా పన్ను చెల్లించదలిచిన వారు ఎుఎఘ.ఎన్రన్ర.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సులభంగా చెల్లించవచ్చని తెలిపారు.గడువులోపు పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ పరిధిలోని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం



**శామీర్‌పేట , ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గాడి మలక్‌పేట్ గ్రామంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు సహకరించడం ఆదర్శప్రాయమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పోయిన సొత్తును వెతికి పట్టుకున్న పెందుర్తి పోలీసులు

## పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు





**కొత్తవలస, ఏప్రిల్ 06 నేటిమనదేశమ్ పెందుర్తి ప్రతినిధి :-** ఈనెల రెండవ తారీఖున వంకదార ఈశ్వరరావు, అనే వ్యక్తి పెందుర్తి మండలం కృష్ణరాయపురం నివాసం ఉంటుండగా తాను తన భార్యతో కలసి వాళ్ళ స్వంత వూరు వెళ్ళు నిమిత్తం ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే దొంగలు పడతారనే భయంతో తేదీ 02.04.2026 న ఉదయం 11:45 గంటల సమయంలో ఒక బ్యాగ్ లో బంగారు ఆభరణాలు (1) ఒక బ్రేస్‌లెట్,(2) ఒక ఉంగరం,(3) లాకెట్‌తో కూడిన ఒక గొలుసు, (4) నాలుగు జతల చెవి దిద్దులు మొత్తం సుమారు 8 తులల మరియు వెండి వస్తువులు (1) 8 జతల దీపపు కుందులు, (2) ఒక పళ్ళెం, (3) 8 గిన్నెలు, (4) పంచపాత్ర, (5) అగరబత్తి స్టాండ్, (6) లక్ష్మీదేవి మరియు వినాయక విగ్రహాలు, (7) ఒక చిన్న పళ్ళెం సుమారు 1.5 నెస్త్రం గలవి తీసుకొని నాయుడు తోట దగ్గరలో ఉన్న వాళ్ళ బంధువుల ఇంటికి వెళ్లి తాము ఊరికి వెళ్తున్నామని వస్తువులను భద్రపరచాలని కోరగా అయితే వాళ్ళు కూడా ఊరికి వెళ్తామని చెప్పడం తో నాయుడు తోట జంక్షన్ నుంచి వేపగుంట కూడలి వైపు తిరిగి వస్తుండగా తన స్కూటీ లో ఉన్న బ్యాగు ఎక్కడ పడిపోయిందో చూసుకోలేదని వెంటనే తాను వెనక్కి తిరిగి వెళ్ళి తన సంచి కోసం వెతికినా కనిపించలేదు అని పెందుర్తి క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు ఖ. లతా మాధురి, DCP-Crimes, A.నరసింహ మూర్తి, I/c charge ACP-Crimes పర్యవేక్షణలో వెస్ట్ సబ్ –డివిజన్ Crime Inspector l వీ,చంద్ర మౌళి అద్వర్యం లో SI. డి.సూరి బాబు మరియు వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని 3 టీంలు గా విడిపోయి, సదరు పిర్యాదు వెళ్ళిన రూట్ లలో cc footages పరిశీలించి, మరియు క వ రా ం డ్ కంట్రోల్ కి వెళ్ళి వేరిఫై చేసినారు, తదుపరి స్థానికంగా ఉన్న cc footages ను పరిశీలన చేయగా బ్యాగ్ ను ఒక వ్యక్తి రోడ్డు పై నుంచి తీసుకొని నడుచుకుంటూ వెళ్ళడం గమనించ మని అతను వెళ్ళ రూట్ లలో రెండు రోజులుగా నాయుడు తోట,సాయి మాధవ నగర్, భరత్ నగర్ , శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్, పల్లినారాయణపురం ఏరియాలలో cc footages పరిశీలన చేయగా ఆ వ్యక్తి ఫోటో ను ఫూటేజ్ నుంచి సేకరించి మొత్తం ఆ ఏరియా లలో షాప్ లలో ను మరియు చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో గాలించి చివరకు ఆ వ్యక్తిని గుర్తించామని వ్యక్తి వద్ద నుండి బ్యాగ్ ను స్వాధీన పరుచుకుని అందులో ఉన్న బంగారు మరియు వెండి ఆభరణాలను ఫిర్యాదుదారుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించ జరిగిందని తెలిపారు పోయిన బంగారు వెండి ఆభరణాలు దొరకడంతో సదరు బాధితుడు ఆనందానికి అవధులు లేకుండా పోయా ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే పెందుర్తి పోలీసులు స్పందించి బంగారు మరియు వెండి వస్తువులను ను తిరిగి అందజేయడంతో ఫిర్యాదుదారుడు ఆనందం వ్యక్తం చేశారు.

తాను మరియు తన కుటుంభ సభ్యులు ఎల్లవేళలా పోలీస్ శాఖకు ఈ విచారణలో పాల్గొన్న WHC T.పద్మజ, HC V.పెరయ్యనాయుడు, HC G.H°°E, PC మహేష్, శాంతి కుమార్ గార్లకి WHC T.పద్మజ, HC V.పెరయ్య నాయుడు, HC G.నాగరాజు, PC మహేష్ , శాంతి కుమార్‌లకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు రుణపడి ఉంటామని అన్నారు.

# గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు కేటాయింపు

## స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు అధికారుల పర్యవేక్షణలోనే పంచాయతీలు




**కొత్తవలస, ఏప్రిల్ 06, నేటి మనదేశమ్ ప్రతినిధి :-** గ్రామపంచాయతీల ప్రజా ప్రతినిధులు ఐదేళ్ల పాలన ఈనెల రెండవ తారీకున ముగియడంతో మళ్లీ స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే వరకు గ్రామ పంచాయతీలకు ప్రత్యేకత అధికారులు కేటాయింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం తొ జిల్లా అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు కొత్తవలస మండలంలో గల 28 గ్రామ పంచాయతీలకు ఏడుగురు ప్రత్యేక అధికారులను కేటాయించగా దెందేరు, తుమ్మకపల్లి, గ్రామపంచాయతీలకు పంచాయతీ రాజ్ డిఇ. సి. హెచ్. వి. స్వామి నాయుడును, చినరావుపల్లి, చిన్నిపాలెం, మంగళపాలెం,రామలింగాపురం, గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో జి రాజశేఖర్, అప్పన్న పాలెం, నిమ్మలపాలెం,రెల్లి, ఉత్తరపల్లి,గ్రామపంచాయతీలకు మండల తాసిల్దార్ మండల తాసిల్దార్ కే రామలక్ష్మి, దేవాడ,గొల్లలపాలెం, ముసిరం, వియ్యంపేట, గ్రామ పంచాయతీ లకు మండల వ్యవసాయ శాఖ ఏవో కెవి రాంప్రసాద్, అప్పన్నదరపాలెం, కంటికాపల్లి, కాటికాపల్లి, గ్రామాలకు పంచాయతీరాజ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం శ్రీదేవి, చింతలపాలెం, కొత్తవలస, దేశభక్తినిపాలెం, సంతపాలెం,వీరభద్రపురం, గ్రామపంచాయతీలకు మండల ఎంపీడీవో సంజీవని రమణయ్య,చీడివలస, గనిశెట్టిపాలెం, గులివిందాడ,గ్రామాలకు మండల పశు సంవర్ధక శాఖ అధికారి టి. టి. ఎం. కణం నాయుడును, ప్రత్యేక అధికారులుగా కేటాయిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం వచ్చేవరకు గ్రామపంచాయతీల పరిపాలన సౌలభ్యాలని ప్రత్యేక అధికారుల చేతులలోనే ఉండనున్నాయి.

# మూలపేట పోర్టు నిర్వాసితుల కాలనీల్లో

## మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం) ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** మూలపేట పోర్టు నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి సందర్శించారు. కాలనీల్లో తాగునీటి సమస్యలను పరిశీలించిన ఆయన, 90 రోజుల్లో తాగునీటి సౌకర్యం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నీటి భద్రత, సాగు నీటి సంఘాల బాధ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన నీటి సంరక్షణ కార్యక్రమంపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచాలని పిలుపునిచ్చారు. చెరువులను నింపడం, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ చేపట్టాలని, 100 రోజుల్లో భూగర్భ జలాల పెంపుపై నీటి సంఘాలు క్షేత్రస్థాయిలో పని చేయాలని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 300 అడుగులు తవ్వినా నీరు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని చెప్పారు. మరో మూడు నెలల్లో వర్షాకాలం ప్రారంభమవుతుందని, అప్పటికి మూడు మీటర్లలోనే నీరు లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "భూమిలో నీరు ఉంటే అది రిజర్వ్ బ్యాంక్‌లాంటిది" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 60 వేల నీటి సంఘాలు ఉన్నాయని గుర్తుచేసిన మంత్రి, రైతులకు సాగునీరు, పరిశ్రమలకు నీటి సరఫరా కోసం ముందస్తు ప్రణాళిక అవసరమని తెలిపారు. అలాగే, 2014-19 కాలంలో వంశధార రిజర్వాయర్ పనుల్లో 96 శాతం పూర్తి చేశామని, రిజర్వాయర్ కోసం ఐదు గ్రామాలను ఖాళీ చేయించి రూ.500 కోట్లు చెల్లించామని వెల్లడించారు. తమ ప్రభుత్వం తర్వాత ఆ ప్రాజెక్టుపై ఖర్చు జరగలేదని విమర్శించారు. నేరడి బ్యారేజ్ వివాదానికి ట్రిబ్యునల్ గ్రీన్ సిగల్ రావడం జిల్లాకు పెద్ద విజయమని పేర్కొన్న మంత్రి, దీనికోసం తమ ప్రభుత్వం 18 నెలలు కోర్టులో పోరాడిందన్నారు.

ఈ అంశంపై వైసీపీ నాయకులు స్పందించలేదని విమర్శించారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్‌లో గత ప్రభుత్వంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం బిల్లులు క్లియర్ చేసి పనులు తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. నేరడి బ్యారేజ్ పూర్తైతే లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం తగ్గుతుందని వివరించారు. గత ప్రభుత్వం మూలపేట పోర్టు నిర్వాసితులను పట్టించుకోలేదని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం దేవునల్తాడ నుంచి పైపుల ద్వారా వంశధార నీటిని తాగునీటిగా సరఫరా చేస్తున్నామని తెలిపారు.

# మోడల్ కాలనీగా షీలానగర్ అభివృద్ధి



**గాజువాక, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** షీలానగర్ కాలనీని ఒక మోడల్‌గా షీలానగర్ అప్‌కీప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి చేసి చూపించిందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 69వ వార్డులో ఉన్న షీలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ కాలనీ అభివృద్ధికి చాలా కృషి చేసిందని చెప్పారు. ఇంకా కాలనీ అభివృద్ధికి ఏవైనా సహాయ సహకారం కావాలంటే తాను అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ, ఈ కాలనీ 1981 సంవత్సరంలో ఏర్పడిందని, అప్పటి నుంచి కాలనీ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అభివృద్ధికి కషి చేస్తూనే ఉన్నామని తెలిపారు. షీలానగర్‌లో రెండు పార్కులను జివిఎంసి నిర్మించిందని, కాలనీ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. కొన్ని స్థలాలలో జిమ్ ఐటమ్స్, పిల్లలు ఆడుకోవడానికి జారుడు బల్లలు ఉయ్యాలలు ఏర్పాటుచేశా మన్నారు. కాలనీ వాసులందరూ ఐక్యమత్యంతో ఉంటే ఏ సమస్య వచ్చినా ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారు లను సంప్రదించి చేసుకోగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయ కులు పిఎస్ఎన్.రాజు, ఎస్.సత్యారావు, సుబ్బరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, జిసిఎస్.నాయుడు, కాలనీవాసులు భవాని, లక్ష్మి, జి.మణి, జానకి, శరత్‌చంద్ర, ఐ.గాంధీ, అర్జునరావు, గోపాలరాజు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ధర్నా

- భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి
- 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లన్ని ఇవ్వాలి
- సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి
- విజయనగరం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**విజయనగరం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లన్ని చెల్లించాలని విజయనగరం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సి ఐ టి యు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బి. రమణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కే.అసరప్పడు, సిఐటియు జిల్లా కోశాధికారి ఏ.జగన్మోహన్రావు లు మాట్లాడుతూ .... ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 7 నుంచి గత ప్రభుత్వం సంక్షేమ బోర్డుని నిలిపివేసిందని, గత 5 సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్స్, డెలివరీ, వివాహ, డెత్ , పాక్షిక, పూర్తి అంగవైకల్యం సంభవించే సందర్భంలో సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ అన్ని అమలు కాకపోవడంతో నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుకపై కొంత సడలింపు ఇచ్చిన సంక్షేమ పథకాల అమల్లో జాప్యం చేసిందన్నారు. గత సంవత్సర కాలంగా పోరాడితే 2026 మార్చి ఒకటి నుంచి నిర్మాణ కార్మిక బిడ్డలకు వివాహానికి 40000, ప్రసూతి కి 20000, మట్టి ఖర్చులు 20,000/- , సహజ మరణానికి 60000 ప్రకటించిందని, వీటిని కార్మిక శాఖ ద్వారా మాత్రమే అమలు చేయాలన్నారు. వీటితోపాటు యాక్సిడెంట్లు బెనిఫిట్ 10 లక్షలు, పాక్షిక, పూర్తి అంగ వైకల్యానికి 5 లక్షలు, పిల్లలకు స్కాలర్షిప్స్, కార్మికులకు పనిముట్లు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు. 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లు చెల్లించాలని, రెన్యువల్ ,రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, 50 సంవత్సరాల పూర్తయిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీటికి ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని, నిర్మాణ చెస్ నుంచి వచ్చిన డబ్బులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికులను పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు బలసా శ్రీను, నాయకులు పెంటయ్య, రమణ, అప్పలనాయుడు, భాస్కర్ రావు, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జులైలో లేదా ఆగస్టులో ఎయిర్‌పోర్టు ప్రారంభం



**భోగాపురం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సంబంధించి సన్నాహాలు వేగంగా కొనసాగుతున్నాయని రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. విమానాశ్రయాన్ని జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి అపాయింట్మెంట్, ఆ రోజులలో మంచి రోజు చూసి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రాయ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. 2014లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినప్పటికీ, గత ప్రభుత్వ కాలంలో పనులు మందగించాయని విమ ర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి క్రెడిట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టు పనులు 98.74 శాతం పూర్తయినట్లు చెప్పారు. విశాఖపట్నం నుండి 7 ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు ప్రగతిలో ఉండగా, ఆనందపురం జంక్షన్ వద్ద ఎలివేటెడ్ రోడ్ డిపిఆర్ తయారీ జరుగుతోందని తెలిపారు. బీచ్ రోడ్ కారిడార్ అలైన్‌మెంట్ ఫైనలైజేషన్ పూర్తయిందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విమానాశ్రయానికి అనుసంధాన రహ దారుల అభివృద్ధిపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిపారు. విశాఖపట్నం నగరం నుండి విమానాశ్రయానికి సులభ రాకపోకల కోసం చేపడుతున్న రోడ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించామన్నారు. ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారమని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, నెల్లిమర్ల, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం మాధవి, అదితి గజపతి రాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎయిర్‌పోర్టు అథారిటీ ఎమ్‌డి ప్రవీణ్ ఆదిత్య, ఎయిర్‌పోర్టు సిఇఒ అన్వర్ బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

**కొమరాడ (నేటి మనదేశమ్) :** మండలంలోని మధ్యాహ్నం వరకు ఒకవైపు ఎండతో మరోవైపు ఉక్క పాతతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సాయంత్రం నుంచి ఒకసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకున్నాయి. మండలంలోని స్వామినాయుడు వలస, అర్తాం, కోటిపాం, గుమడ, కొమరాడ తదితరు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఏకధాటిగా సుమారు గంట పాటు వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షం, గాలులతో పాటు వడగళ్లతో కూడిన భారీ వర్షం పడింది.

# భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం - డయాలసిస్ పేషెంట్ ప్రాణాపాయం

**ఎన్నిసార్లు ఇటువంటి ప్రమాదాలు జరిగిన జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు పై అధికారులకు తెలియజేసే చూస్తాంలే చెపుతాములే అని చెప్పిన వారిపై కసురుకుంటారు ఇది భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 6: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోర నిర్లక్ష్యం చోటుచేసుకున్న ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. బూర్గంపాడు మండల పరిధిలోని ముసలమడుగు గ్రామ పంచాయతీకి చెందిన మేకల సీతమ్మ అనే దయాలసిస్ పేషెంట్గా చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్నది.వివరాల్లోకి వెళితే, సీతమ్మ రోజుకు రోజు విడిచి రోజు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి దయాలసిస్ చేయించుకుంటూ ఉంది. ఈ క్రమంలో ఈరోజు కూడా సాధారణంగా దయాలసిస్ కోసం ఆసుపత్రికి వెళ్లింది. అయితే, ఆమెకు రక్తం తక్కువగా ఉందని వైద్య సిబ్బంది గుర్తించి రక్తం ఎక్కించే ప్రక్రియ ప్రారంభించారు.అయితే, రక్తం ఎక్కించే సమయంలో ఉపయోగించే పైపు అకస్మాత్తుగా తెగిపోవడంతో రక్తం బయటకు కారిపోవడం ప్రారంభమైంది. అక్కడ విధుల్లో ఉన్న నర్సులు ఈ విషయాన్ని గమనించకపోవడం, అలాగే వెంటనే స్పందించకపోవడంతో సుమారు రెండు గంటల పాటు రక్తం బయటకు కారినట్టు సమాచారం.దీంతో సీతమ్మ శరీరంలో రక్తం గణనీయంగా తగ్గిపోయి ఆమె పరిస్థితి విషమంగా మారింది. ప్రస్తుతం ఆమె తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై సీతమ్మ భర్త తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగానే తన భార్య ప్రాణాపాయంలో పడిందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**స్థానికుల ఆగ్రహం**ఈ ఘటనపై స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అధికారుల స్పందన ఏమిటి? ఈ ఘటనపై వైద్యాధికారులు ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. సంఘటనపై పూర్తి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామని ఆశిస్తున్నారు.

"ప్రాణాలు కాపాడాల్సిన ఆసుపత్రిలోనే నిర్లక్ష్యం -- బాధ్యులు ఎవరు?"

# ప్రతి ఒక్కరు ఆరోగ్య లక్షణాలు పాటించాలి..

**.జిల్లా కలెక్టర్ కె. హరిత..**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేపట్టిన-2 ఎ రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్ తో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలన్నారు. జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి రోజు, నడక, వ్యాయం, చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే మదు మేహం,రక్త పోటు, క్యాన్సర్, లాంటి వ్యాదులకు దూరంగా వుండవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 నుండి 11వరకు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలి కుమ్రం భీం చౌక్ మీదుగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ కార్యక్రమములో అధికారులు, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హైదరాబాద్ కంపెనీలు జాబు మేళా



**కామారెడ్డ్,ఏప్రిల్ 06.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**తేదీ 6 ఏప్రిల్ 2026 సోమవారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ఫార్మా మరియు సిగ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలు జాబు మేళా నిర్వహించడం జరిగినది. ఇట్టి జాబ్ మేళాకు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. వారికి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించారు. సుమారుగా 50 మంది అభ్యర్థులు ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీకి ఎంపిక కావడం జరిగినది మరియు ఐటిఐ అభ్యర్థులు నలుగురు ఎంపిక కావడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జయ కుమారి , ఐటీ అసోసియేట్ జిల్లా కలెక్టరేట్ శ్రీ కాంత్ ఎంఎస్ఎన్ ఫార్మా హెచ్ ఆర్ సీతారాం, శిరీష, రవి మరియు కళాశాల సిబ్బంది సంతోష్ రెడ్డి సాయినాథ్, ప్రవీణ, యోగిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఉద్యోగ శిక్షణతో పాటు టి ఐ ఎస్ ఎస్ వారి సౌజన్యంతో డిగ్రీ విద్యను అందిస్తామని తెలియజేశారు. ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని తెలియజేశారు శ్రీకాంత్ ఎంపీసీ చదివి ఎంసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత ఇంజనీరింగ్ విద్యా హాస్టల్ వసతి కల్పిస్తామని మరియు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో నిర్వహిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తమ కళాశాల ముందంజలో ఉంటుందని మరియు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పైన శిక్షణ ఇస్తామని డిజిటల్ బోధన చే స్తామని తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారి సలాం ధన్యవాదాలు తెలియజేస్తూ అభ్యర్థులు మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వారికి స్ఫూర్తి నింపారు.

# సమాజ పరివర్తన సైన్యా ధిపతి హరి అశోక్ కుమార్

**జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి.**

**సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు**




**జగిత్యాల ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి):** సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులుగా నిరాధరణకు గురైన వృద్ధులకు సేవలంది స్తున్న హరి అశోక్ కుమార్ సమాజ పరివర్తన సైన్యా ధిపతిగా తన సంఘాల ప్రతినిధులతో పలు సామాజిక సేవలందిస్తున్నారని జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కే. కృష్ణా రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం సమావేశ మందిరంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మంది పేదలకు గొడుగులు, పాద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఇటీవల రిటైరయిన పెన్షనర్లను సన్మానించారు. అనంతరం రిటైర్డ్ జిల్లా రెవిన్యూ అధికారి అయిలయ్య, రిటైర్డ్ జిల్లా సంక్షేమ అధికారిణి అరిగెల విజయలక్ష్మి, రిటైర్డ్ జిల్లా కోపరేటివ్ అధికారి బొల్లం విజయ్, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావులు మాట్లాడుతూ విద్యార్థి దశలో 1969 లో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేతగా, ఉద్యోగం లో రెవిన్యూ, టీఎన్ జివో సంఘాల నేతగా, టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిశీచాడని, పొగాకు వ్యసనం మానుకునేలా సదస్సులు, ప్రచారం నిర్వహిస్తు రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో సంస్థ చే టు బాకో కంట్రోల్ హీరో పురస్కారాన్ని అందుకున్నారని కొనియాడారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితాంతం వరకు సమాజ సేవలు చేస్తూనే ఉంటానన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,డాక్టర్లకు, న్యాయ వాదులకు, జర్నలిస్టులకు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్లకు, వివిధ పార్టీల సంఘాల ప్రతినిధులకు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కొయ్యడ సత్యనారాయణ వివిధ సంఘాల నాయకులు న్యాయ వాదులు పుప్పాల సత్యనారాయణ, పాదం తిరుపతి,డాక్టర్ ఆకుల నాగరాజు,ఎం.డి. యా కూబ్,వజీర్,పబ్బా శివానందం, వెంకటేశ్వర్ రావు,బత్తుల శంకర్,రాజ్ గోపాల్ చారి,నారాయణ, జగదీశ్వర్ రావు, కొమురయ్య, జంగిలి రామానందం, కండ్లె గంగాదర్, దుబ్బేశం, సింగం గంగాదర్,కరుణ, గంగమ్ జలజ, బక్కశెట్టి లక్ష్మి, రాధ,న్యూట్రిషియన్ పవిత్ర,అడప గంగారా మ్, ఉప్పు గళ్ళ మురళి, బాలయ్య, గంగ రెడ్డి, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బల్, కొక్కుల అంజనేయులు,సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, బీసీ జేఏ సీ, టీ ఎన్ జివో, టీ రెవిన్యూ, మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# మందమర్రిలో సెక్యూరిటీ గార్డుల ఆందోళన.

**220 కుటుంబాలు ఉపాధి కోల్పోయిన దుస్థితి**

**కొత్త టెండర్ వెంటనే పిలవాలని సిఐటియు డిమాండ్..**

**పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక**




**మందమర్రి ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా దాదాపు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఎస్సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళనకు పిలుపునివ్వగా భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీతో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులను టెండర్ ఆలస్యాన్ని కారణంగా చూపిస్తూ ఉపాధి నుంచి దూరం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా "రేపు, మాపు" అంటూ టెండర్ ప్రక్రియను లాగడం వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. సంస్థ ఆస్తులను కాపాడే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఏరియా జిఎం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నింటినీ, ప్రజల మద్దతును కూడగట్టి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**గ్రీవెన్స్ డే వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి..

**అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ ఆదేశం..**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో లోకేశ్వర్ రావు తో అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు.ప్రజావాణికి వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం అర్జిదారుల నుంచి వివిధ సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన బేతి సునంద తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చోర్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విజయ తన భర్త మరణించడంతో వితంతువు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన కమిటే శంకర్ తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్ తన వ్యవసాయ భూమి ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా ముంపుకు గురవుతున్నందున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తిర్యాని మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన లింగం పెళ్లి చిన్నమ్మ తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మన్నెంపల్లి అరుణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి సమర్పించారు. కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# కోరుట్ల గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**- ప్రజావాణిలో వీఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు**




**కోరుట్ల, ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూ మాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ ను పిలిచి ఏమైనా ఆనాలోచనలు జరిగినట్లయితే వేంటనే రద్దు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్ లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో గడి బురుజుల ప్రాంతాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేలా కూరగాయల మార్కెట్, పార్కు ఏర్పాటు, గడి బురుజులలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మరియు కోనేరును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రాథమిక విద్యే భవిష్యత్ విజయాలకు పునాది: జైపాల్ రెడ్డి



**శామీర్‌పేట ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అతని విజయాలకు పునాది ప్రాథమిక విద్యేనని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని దేవరయంజాల్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నేర్చుకున్న విద్యే భవిష్యత్తులో సాధించే విజయాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తమకు విద్యాబోధన చేసిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత పాఠశాలలో చేరిన తర్వాత కూడా పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్టా మీనాకుమారి, శ్రీ సీతారామస్వామి ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఎం. రవీంద్రచారి, లలిత, శివలక్ష్మి, రాఖీ, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి
## దూసుకువెళ్లిన కారు



న్యూఢిల్లీ : ఓకారు ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి దూసుకువెళ్లింది. మాస్క్ ధరించిన ఒక వ్యక్తి కారుతో అసెంబ్లీ ఆవరణలోకి దూసుకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2.00గంటల సమయంలో గేట్ నెం.2ను బద్దలు కొట్టుకుని కారు లోపలికి ప్రవేశించిందని అన్నారు. ఆ కారు ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉందని అన్నారు. డ్రైవర్ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు వెళ్లాడని, అక్కడ పూలు ఉంచి వెనుతిరిగినట్లు అసెంబ్లీ అధికారి ఒకరు తెలిపారు. అనంతరం డ్రైవర్ సహా ఇద్దరిని ఉత్తర ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి పలుమార్లు బాంబు బెదిరింపుల వచ్చిన సంగతి తెలిసిందే.

# వారు మమ్మల్ని మోసం చేశారు
## ట్రంప్ వ్యాఖ్యలు



పశ్చిమాసియాలో ఘర్షణల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లోఎప్పుడూ ఏదోఒక పోస్టు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఇరాన్ జనాభాలో పది శాతం వరకు ఉండే కుర్దుల గురించి మాట్లాడారు. వారు తనను మోసం చేశారనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధానికి ముందు ఇరాన్ (×తీఘఅ)లో కొన్నివారాల పాటు ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో నిరసన కారుల కోసం అమెరికా ప్రభుత్వం రహస్యంగా ఆయుధాలు పంపింది. వాటిని కుర్దుల ద్వారా ఆందోళన కారులకు చేరవేసే యత్నం చేసింది. ఈ విషయంపై ట్రంప్ ఓ అమెరికా మీడియా సంస్థతో మాట్లాడారు. "కుర్దుల ద్వారా చేరవేయాలనే ఉద్దేశంతో భారీ సంఖ్యలో తుపాకులు పంపాం. కానీ అవి నిరసనకారులకు ఇవ్వకుండా వారివద్దే ఉంచుకున్నారు అనుకుంటున్నా" అని ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు.

# సరైన సమయంలో, సరైన మోతాదులో ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి
### జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా .ఆర్.అనూష



**జగిత్యాల, ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:సరైన ఆహారం ను ,సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా " ఆర్.అనూష అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు నిర్వహించు చున్న ఫుడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకొని ఈట్ రైట్ ( సరైన ఆహారం) అవగాహన వాక్ థాన్ కార్యక్రమం ను జగిత్యాల స్టేడియం మైదానం నుండి తహసిలు చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా " ఆర్.అనూష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని మాట్లాడుతూప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించు చున్నాము. అందులో భాగంగా ఈ రోజు ఫుడ్ సేఫ్టీ డే, నిర్వహించుకున్నామని అన్నారు. అలాగే ఈ రోజు ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ లకు, వర్తకులు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు నిర్వహిస్తున్నమని అన్నారు. సరైన ఆహారం ను , సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని అన్నారు. జంక్ ఫుడ్ మానెయ్యాలి, తక్కువ ఉప్పు, తక్కువ చక్కెర వాడాలి అన్నారు.ఆహారం లో ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి అన్నారు. వంటల్లో అధిక ఆయిల్ వాడకం అంటే ప్రమాదం అన్నారు.బయట ఫుడ్ కంటే ఇంటి ఆహారం మంచిది. ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయి అన్నారు. సరియైన ఆహారం తీసుకోవడం, రోజు 30 నిముషములు కనీస వ్యాయామం లేదా నడవడం చాలా మంచిది దీని వలన అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం, పోషకాహార లోపం, రక్త హీనత ల నుండి కాపాడు కోవచ్చు అని అన్నారు.అదేవిధంగా సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ టీచర్ లతో ఫుడ్ సేఫ్టీ డే కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉపయోగించే నిత్యావసర వస్తువుల ప్రాధాన్యత, పోషకాల విలువలు మరియు నాణ్యత లోపాలు ఉన్న నిత్యావసర వస్తువులను గుర్తించే అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి. రాజ గౌడ్, జిల్లా వైద్య శాఖ అధికారి సుజాత, మెప్మా ఏఓ శ్రీనివాస్ , పి ఓ ఎన్ సీ డీ రాజేందర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఆహార వ్యాపారస్తులు,అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ లు, వ్యాపారస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మా దగ్గర నుంచి
## చమురు కొనుగోలు చేయవచ్చు: ఇరాక్



తమ దేశం చమురు విక్రయాలకు సిద్ధంగా ఉందని ఇరాక్ ప్రపంచ దేశాలకు సందేశం పంపింది. హర్మూజ్ గుండా ఆ దేశ చమురు రవాణాకు ఇరాన్ అనుమతిం చినట్లు మీడియా కథనాలు పేర్కొన్న అనంతరం.. ఇరాక్ ప్రభుత్వ చమురు విక్రయ సంస్థ సోమో (రూామీూ) ఈ ప్రకటన వెలువరించింది. 24 గంటల్లోగా ముడి చమురు నౌకల నామినేషన్లు, ఒప్పంద పరిణామంతో సహా తరలింపు షెడ్యూళ్లను పంపాలని వినియోగదారులను కోరింది. ఇరాక్‌లోని బస్రా ఆయిల్ టెర్మినల్ (దీూ), దాని అనుబంధ సౌకర్యాలతో సహా అన్ని చమురు లోడింగ్ టెర్మినల్స్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని.. ప్రపంచ దేశాలకు చమురు రవాణా చేయడానికి తాము పూర్తి సంసిద్ధతతో ఉన్నామని సోమో పేర్కొంది. ఇరాక్ నుంచి భారీగా చమురు కొనుగోలు చేసే దేశాల్లో భారత్ కూడా ఒకటి. యుద్ధం మొదలైన అనంతరం ఇరాన్ హర్మూజ్‌పై నిబంధనలు విధించడంతో ఇరాక్ నుంచి చమురు సరఫరా నిలిచిపోయింది.

# ఇరాన్‌పై యుద్ధం..
## 48 గంటల్లో ఆయుధాల ఖర్చు రూ.51వేల కోట్లు



గడిచిన పది రోజులుగా ఇరాన్‌పై అమెరికా భీకర స్థాయిలో దాడులు చేస్తోంది. ఇందు కోసం అత్యాధునిక ఆయుధాలను వాడుతోంది. ఇలా యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే 5.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.51వేల కోట్లు) విలువైన ఆయుధ సామగ్రిని అమెరికా వినియోగించినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెల్లడించింది. సైనికులు, యుద్ధవిమానాలు లేదా నౌకా దళాలను మోహరించేందుకు అయిన ఖర్చు దీనికి అదనమని పేర్కొంది. ఇరాన్‌పై ఫిబ్రవరి 28న యుద్ధం మొదలు పెట్టిన అమెరికా.. గగనతల రక్షణ వ్యవస్థలు, టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులు సహా వందలాది అత్యాధునిక ఆయుధాలను ఉపయోగిస్తోంది. ఈ క్రమంలో ఆయుధాల వినియోగంపై ఇటీవల ఓ అంచనాల నివేదిక అమెరికా చట్టసభ ముందుకు వచ్చింది. ఏయే ఆయుధ సామగ్రిని ఎంత మొత్తంలో వినియోగించిందనే వివరాలు బయటకు తెలియనప్పటికీ.. తొలి రెండు రోజుల్లోనే ఉపయోగించిన ఆయుధ సామగ్రి విలువ రూ. 5.6 బిలియన్ డాలర్లు ఉంటుందని కొందరు అధికారులు అంచనా వేశారు. మరోవైపు, పశ్చిమాసియాలో సైనిక ఆపరేషన్లను పర్యవేక్షించే అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం.. ఇప్పటివరకు 5వేల లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలుస్తోంది.


నాటి టెహ్రాన్ సీక్రెట్ రైడ్‌తో.. నేటి యుద్ధానికి బీజం..! ఇలా ఖరీదైన ఆయుధాలను భారీ సంఖ్యలో వినియోగించడంపై కొందరు చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి వాదనను వైట్‌హౌస్ వర్గాలు తోసిపుచ్చాయి. అధ్యక్షుడు నిర్ణయాలను అమలుచేసేందుకు రక్షణశాఖ సిద్ధంగా ఉందని పెంటగాన్ చీఫ్ అధికార ప్రతినిధి తెలిపారు.

మరోవైపు, ఇరాన్‌లో దాడులను కొనసాగించేందుకు అవసరమైన అనుబంధ బడ్జెట్‌ను కాంగ్రెస్‌కు పంపించే యోచనలో ట్రంప్ యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ బడ్జెట్ ప్రతిపాదనపై డెమొక్రాట్‌ల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మండల కేంద్రంలోనే శిక్షణా తరగతులు నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో పిర్యాదు చేసిన "చుక్క లతశ్రీ"
### శిక్షణా తరగతులను బుగ్గారం తరలించండి
### డిపివో కు ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్



**జగిత్యాల/బుగ్గారం , ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:జిల్లా ఉన్నతాధికారుల షెడ్యూల్ ఆదేశాలను భే ఖాతర్ చేస్తూ, బుగ్గారం వార్డ్ సభ్యుల, గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బ తీసే విధంగా.... ఉద్దేశ్య పూర్వకంగా వార్డు సభ్యుల శిక్షణా తరగతులను బుగ్గారం మండల కేంద్రం నుండి శేఖల్ల రైతు వేదికకు మార్చిన "బుగ్గారం ఎంపిడివో" పై చట్ట పరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే నూతన "వార్డ్ సభ్యులకు శిక్షణా తరగతులు" నిర్వహింప జేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో బుగ్గారం గ్రామ 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ పిర్యాదు చేశారు.సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ను పిలుచుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనుక్షణమే జిల్లా పంచాయతీ అధికారి బుగ్గారం ఎంపిడివో వాసవి కి ఫోన్ కాల్ చేసి బుగ్గారంలోనే శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంతో పాటు పోచమ్మ ఫంక్షన్ హాల్ లో, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ శిక్షణా తరగతుల నిర్వహణ కోసం అన్ని రకాల వసతులు ఉన్నాయని చుక్క లతశ్రీ అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ కు సూచించారు.



# యుద్ధం ఎఫెక్ట్..
## చార్టర్డ్ విమానాలకు ఫుల్ గిరాకీ



ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ పరిణామాలతో మన దేశంలో చార్టర్డ్ విమానాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ఈ విమానాల ధరలకూ రెక్కలొచ్చాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. విమాన సర్వీసులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పశ్చిమాసియాదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులు స్వదేశానికి వచ్చేందుకు ప్రైవేట్ జెట్లను బుక్ చేసుకుంటున్నారు. దీంతో సాధారణ రోజులతో పోలిస్తే ప్రస్తుతం వీటికి డిమాండ్ 50శాతం పెరిగిందని క్లౌడ్ రన్నర్ ఏవియేషన్ సీఈఓ సంజీవ్ సేథీ తెలిపారు. ఫలితంగా ఈ విమానాల ధరలు కూడా పెరిగాయన్నారు. దుబాయ్ నుంచి భారత్‌కు ప్రైవేటు జెట్ ధర 70వేల డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెరిగిందని వెల్లడించారు. సాధారణంగా చార్టర్డ్ విమానాల కోసం తమకు నెలకు 5-7 ఎంక్వైరీలు వచ్చేవని, కానీ ఇప్పుడు గత వారం రోజుల్లో 70 మందికి పైగా తమను సంప్రదించినట్లు ఆటమ్ ఏవియేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తెలిపింది. మామూలు సమయాల్లో తమ కంపెనీలో 13 సీటర్ల ప్రైవేట్ జెట్ ధర 60వేల డాలర్లు ఉండగా.. ప్రస్తుతం లక్ష డాలర్లకు చేరిందని పేర్కొంది. కాగా.. చార్టర్డ్ విమానాల సర్వీసులను నడిపేందుకు ఆపరేటర్లు ఆయా ప్రభుత్వాల నుంచి కొన్ని ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇదిలాఉండగా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వేలాది మంది భారతీయులు ఆయా దేశాల్లో చిక్కుకుపోయారు. వారిని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఇండిగో, ఎయిరిండియా వంటి విమానయాన సంస్థలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నాయి.

# డ్రోన్ల తయారీ సంస్థలో
## ట్రంప్ కుటుంబం పెట్టుబడులు




వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుటుంబం ఆయుధ తయారీపై దృష్టిపెట్టింది. పవరస్ అనే ప్రముఖ డ్రోన్ తయారీ కంపెనీ)లో పెట్టుబడులు పెట్టింది. ట్రంప్ కుమారులు ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్ ఈ సంస్థలో ప్రధాన వాటా దారులుగా చేరారు. పవరస్ అనే డ్రోన్ తయారీ కంపెనీ ఇటీవల ఫ్లోరిడాలో గోల్ఫ్ కోర్సులను నిర్వహించే 'అరియాన్ గ్రీన్‌వే హోల్డింగ్స్' సంస్థలో విలీనం అయ్యింది. కొత్త సంస్థ పేరు కూడా పవరస్‌గా కొన సాగుతోంది. ఈ కంపెనీ ప్రమాదకరమైన వాతావరణా ల్లోనూ మిలి టరీ, పౌర అవసరాలకు ఉపయోగపడే డ్రోన్‌లను తయారు చేస్తోంది. ట్రంప్ జూనియర్ గతంలో 'అన్‌యూజువల్ మెషిన్స్' అనే డ్రోన్ తయారీ స్టార్టప్‌లో పెట్టుబడులు పెట్టారు. అమెరికా ఇరాన్‌తో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న సమయంలో ట్రంప్ కుటుంబం డ్రోన్ తయారీ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 15 ఏళ్లుగా పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్

గత 15 సంవత్సరాలు పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు హరియాణాకు చెందిన ఓ మహిళ. ఇందుకోసం ఆమె ఏకంగా ఉపాధ్యాయురాలి ఉద్యోగానికి స్వస్తి పలికారు. తన ఇంటినే విద్యా మందిరంగా మార్చి ప్రతిరోజు సాయంత్రం వేళ ఉచితంగా 3 నుంచి 10వ తరగతి పిల్లలకు ట్యూషన్ చెబుతున్నారు. కురుక్షేత్రకు చెందిన మన్‌దీప్ అరోరా సంపన్న కుటుంబానికి చెందిన మహిళ. ఆమె దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేశారు. అయితే పేద విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఆమె టీచర్ ఉద్యోగాన్ని వదిలేశారు. చాలా ఏళ్లు తాను పేద విద్యార్థులకు ఫ్లైఓవర్ కింద పాఠాలు చెప్పానని మన్‌దీప్ అరోరా తెలిపారు. అక్కడ స్థలం పరిమితంగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత తన సొంత ఇంట్లోనే ట్యూషన్‌ను ఆరంభించారు. ఇప్పటివరకు సుమారు 200 మంది పిల్లలకు ఆమె ఉచిత విద్యను అందించారు. ట్యూషన్ విషయంలో అరోరాకు బీఈడీ పూర్తి చేసిన శ్రుతి అండగా నిలుస్తున్నారు.

# 10 లక్షలకు పైగా అభ్యంతరాలను పరిష్కరించాం

- సుప్రీంకు తెలిపిన కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్
- జ్యుడీషియల్ అధికారులకు మరింత తోడ్పాటు ఇవ్వాలి
- బెంగాల్ సర్కార్, ఇసిలను కోరిన అత్యున్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సందర్భంగా జ్యుడీషియల్ అధికారులకు అవసరమైన అన్ని రకాల మద్దతును, తోడ్పాటును అందించాల్సిందిగా బెంగాల్ ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కోరింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో నియమించబడిన జ్యుడీషియల్ అధికారులు ఇప్పటివరకు 10.16లక్షల అభ్యంతరాలు, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించిన వారి క్లెయిమ్‌లను పరిష్కరించారని కోర్టుకు తెలిపారు. ఈ మేరకు కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్ సుప్రీం కోర్టుకు రాతపూర్వకంగా తెలియచేశారు. బెంగాల్‌కు చెందిన 500మందికి పైగా జ్యుడీషియల్ అధికారులు ఓటర్ల నమోదు అధికారులు (ఇఆర్ఓ), సహాయ ఇఆర్ఓలుగా పనిచేస్తున్నారు. వీరంతా రాత్రీ పగలు కూడా పనిచేస్తున్నారు. వారి సెలవులు కూడా రద్దు చేస్తున్నారు. చివరకు ఆదివారాలు కూడా చేయాల్సి వస్తోందని తెలియజేశారు. పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, జార్ఖండ్‌ల నుండి కూడా 200మంది జ్యుడీషియల్ అధికారులను రప్పించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలన, పరిష్కారానికి మరింతగా సాయపడాల్సిందిగా కూడా కోర్టు, ఇసిని కోరింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆధునీకరించిన ఓటర్ల జాబితాలను అందజేయాలని తెలిపింది.

# ఐదు పంచాయతీలపై తుమ్మల ప్రయత్నం అభినందనీయం....

**పార్లమెంట్ లో బిల్లు పెట్టేలాగా ఎంపీలు కృషి చేయాలి**
**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటిమన దేశమ్ ప్రతినిధి) ఏప్రిల్ 6**భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాయడం పార్లమెంట్లో పోరిక బలరామ నాయక్ వద్దిరాజు రవిచంద్ర పంచాయతీలపై ప్రస్తావించడం అభినందనీయమని తెలంగాణకు చెందిన మిగతా పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పార్లమెంటులో ఐదు గ్రామపంచాయతీలపై ఆర్డినెస్ తీసుకువచ్చేలా కృషి చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక చంద్రరావు భవనంలో ఎర్రం శెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత తీసుకొస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరించిన కేంద్ర ప్రభుత్వం ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపే అంశం మాత్రం ప్రస్తావించకపోవడం దుర్మార్గమని అన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి పార్లమెంటు సభ్యులు ఉన్న ఒక్కరు కూడా ఐదు గ్రామపంచాయతీ లపై నోరు మెదపకపోవడం బిజెపి భద్రాచలం పై చూపిస్తున్న వివక్షతకు ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అమిత్ షాకి గతంలో సైతం పలుమార్లు ఐదు పంచాయతీలపై విన్నపించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి సరైన స్పందన రాని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. అదేవిధంగా పోలవరం నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంది కాబట్టి బ్యాక్ వాటర్ తో ముంపు గురయ్యే భద్రాచల పట్టణాన్ని సైతం రక్షించే బాధ్యత కేంద్రానిదేనని అన్నారు. గతంలో నీటిపారుదల శాఖ నిపుణులు సూచించిన ప్రకారం కరకట పునర్మాణ పనులను వెంటనే చేపట్టాలని మచ్చ డిమాండ్ చేశారు. కరకట్ట పనులు పునర్మించకుండా ఆలయ అభివృద్ధి చేసిన ప్రయోజనం ఏమిటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. భద్రాచల అభివృద్ధికి ఐదు పంచాయతీలు రక్షణకు కరకట పునర్ నిర్మాణ పనులు రెండు కూడా బాధ్యత తీసుకోవాల్సింది బిజెపి అని ఆ విధంగా బిజెపిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఐదు గ్రామపంచాయతీలపై సిపిఐఎం మొదటి నుండి దశల వారి ఉద్యమాలను నిర్వహిస్తుందని భవిష్యత్తులో కూడా కలిసి వచ్చే అన్ని పక్షాలను కలుపుకొని కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని మచ్చ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా పారెల్లి సంతోష్ కుమార్ బి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా సీతారామ ప్రాజెక్టు

# సంబంధించిన గ్రావెల్ ను అమ్ముకుంటున్న మట్టి మాఫియా

- అధికారుల కనుసన్నల్లోనే 'మట్టి' దోపిడీ!
- ఎన్నిసార్లు సమాచారమిచ్చిన కదలని సంబంధిత అధికారులు
- ఫోను చేసిన వారిపై చర్యలు తీసుకోమని మట్టి మాఫియా కు సూచనలు ఇస్తున్న అధికారులు
- ఈ మట్టి మాఫియా ఎనక సంబంధిత అధికారులే బలంగా నిలబడ్డారని బహిరంగ రహస్యం
- వెంటనే సంబంధిత పై అధికారులు సహకరిస్తున్న అధికారులకు మట్టి మాఫియా కు కళ్లెం వేయకపోతే కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 6: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**బూర్గంపాడు మండల పరిధిలోని?జింకలగూడెం నుంచి మోరంపల్లిబంజరకు అక్రమ రవాణా.. అధికారుల 'చేతివాటం'తోనే గ్రావెల్ తరలింపు!జింకలగూడెం సమీపంలోని కాలువ గట్టు మట్టిని,గ్రావెల్ను నిస్సిగ్గుగా దోచుకుంటున్నారు. రాత్రుళ్ళు లారీల ద్వారా ఈ మట్టిని మోరంపల్లిబంజర గ్రామం. మరియు మండలం మొత్తం ఈ మట్టిని ఎవరికి అవసరమైన మట్టి మాఫియా కి కలిస్తే చాలు వెంటనే మట్టిని సంబంధిత గ్రామానికి తరలిస్తున్నారు.ఈ మొత్తం వ్యవహారం కాలువ పనులను పర్యవేక్షించాల్సిన అధికారుల ముందే జరుగుతుండటం గమనార్హం.?సీతారామ ప్రాజెక్టు కాలువ పనుల రక్షణ చూడాల్సిన అధికారులే ఈ దోపిడీకి 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అందరికీ ఈ వ్యవహారంలో 'వాటాలు' అందుతున్నాయని సమాచారం. అధికారుల 'చేతివాటం' వల్లే అక్రమార్కులు ఏకంగా కాలువ గట్టునే కరిగించేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. "మా వెనుక అధికారులు ఉన్నారు.. మమ్మల్ని ఎవరేం చేస్తారు?" అంటూ అక్రమార్కులు బహిరంగంగానే సవాల్ విసురుతున్నారు.

# ప్రజావాణికి 154 దరఖాస్తులు



**కామారెడ్డ్,ఏప్రిల్ 06.(నేటి మన దేశమ్ ప్రతినిధి)**ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

# కామారెడ్డి జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం

**మాజీ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్**




**కామారెడ్డ్, ఏప్రిల్ 06.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**నూతనంగా కామారెడ్డి జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన బత్తుల నారాయణ ని మరియు కార్యదర్శిగా ఎన్నికైన బండారి సురేందర్ రెడ్డి నీ సన్మానించిన మాజీ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్,సీనియర్ న్యాయవాది కాసర్ల శ్రీనివాస్, కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వైద్య లక్ష్మణరావు , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవుని సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులు స్టీఫెన్ రాజు, జాయింట్ సెక్రెటరీ భార్గవ్ భూపాల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గంగాధర్,సంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్**
**ప్రజావాణిలో 123 ఫిర్యాదులు**



**జగిత్యాల, ఏప్రిల్ 06(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చెన్నూర్ రూరల్ సీఐ మరియు కోటపల్లి ఎస్సై



**మందమర్రి ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** పరీక్షల పట్ల ఆందోళన వద్దు – ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు.ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్ల పంపిణీ.విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి మరియు పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచే దిశగా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ మరియు కోటపల్లి ఎస్సై రాజశేఖర్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. సోమవారం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ను వారు సందర్శించి, విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ధైర్యంగా ఉండండి.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు.ఈ సందర్భంగా సీఐ కృష్ణ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్తు ప్రణాళికలు, చదువు ప్రాముఖ్యత మరియు క్రమశిక్షణ గురించి వివరించారు. ముఖ్యంగా పరీక్షా ఫలితాల సమయంలో విద్యార్థులు అనవసర ఆందోళనకు గురై ఆత్మహత్యల వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికారు. ఓటమిని కూడా ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయాలని ఆయన సూచించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం:**హాస్టల్లో అందుతున్న భోజన సౌకర్యాలను స్వయంగా పరిశీలించిన అధికారులు, విద్యార్థినులతో సమానంగా కూర్చుని వారితో కలిసి భోజనం చేశారు. "విద్యార్థులతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, వారిలోని ఉత్సాహం చూస్తుంటే గర్వంగా ఉందని" సీఐ కృష్ణ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులకు పెన్నులు మరియు చాక్లెట్లు పంపిణీ చేశారు.పోలీస్ భరోసా. అందుబాటులో మహిళా కానిస్టేబుళ్లు.విద్యార్థినులకు ఎలాంటి సమస్య ఎదురైనా, ఆపదలో ఉన్నా తక్షణమే పోలీసులను సంప్రదించాలని కోరారు. వారికి భరోసా కల్పిస్తూ మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల ఫోన్ నంబర్లను అందజేశారు. ఏ సమయంలోనైనా తమను సంప్రదించవచ్చని, పోలీసులు ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మహిళా కానిస్టేబుళ్లు మౌనిక, దీక్షిత, కానిస్టేబుల్ శ్రవణ్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణే పోలీసు శాఖకు తొలి ప్రాధాన్యత: ఎస్పీ నితికా పంత్...



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మహిళలు, యువతులు ఎటువంటి హింసకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు కృషి కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థినులు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీం ద్వారా 71 హాట్స్పాట్ ప్రాంతాలను గుర్తించి, 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 6 మందిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని, వచ్చిన ఫిర్యాదులలో 4 ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, ఒక కేసులో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలని సూచించారు. హింసకు గురైన వారు నేరుగా పోలీసులను సంప్రదించలేని పరిస్థితుల్లో షీ టీంను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో రెండు షీ టీంలు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్నగర్ డివిజన్ (8712670565) నంబర్లకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# ఈస్టర్ ను పురస్కరించుకుని చలి వేంద్రం ఏర్పాటు



**మందమర్రి ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** మందమర్రి పట్టణంలో సింగరేణి గ్రౌండ్ ప్రాంతంలో ఈస్టర్ పండుగ సందర్భంగా పాస్టర్,వరద రాబర్ట్ సహకారంతో ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి మాట్లాడుతూ వేసవి కాల నేపథ్యంలో బాటసారులు,ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివెంద్రాన్ని ఏర్పాటు చేశామని పెరుగుతున్న ఉష్ణోగ్రతల వలన ప్రజలకు ఇబ్బంది లేకుండా చలి వేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఎండల్లో ఎక్కువ తీరగవద్దని,వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గొర్లపల్లి దుర్గయ్య, సిపతి రమేష్, శేఖర్, బుంగ ప్రకాష్, దేవాజీ, అరుణపాల్, రమేష్ ,దుర్గం శ్యాందేవ్, సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితిక పంత్...



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం చేయాలి : కలెక్టర్ మను చౌదరి ఆదేశం

**మేడ్చల్-ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** మల్కాజిగిరి, ఏప్రిల్ 6: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలు ఆలస్యం లేకుండా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి డీఆర్ఓ చంద్రావతితో కలిసి కలెక్టర్ మొత్తం 177 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలతో అధికారులను ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి అధికారిపై ఉన్న బాధ్యత అని అన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com